C KSR02B182
ENTERED

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
ఆగష్టు 27, 2017

కోరి కోరి కొబ్బరి

షార్ట్ 'ఫిల్మ్' దర్శకులు

రాహుల్

సినిమాల్లో నటించడం కొందరికి ప్యాషన్ అయితే మరికొందరు దర్శకత్వం అంటే ప్రాణం పెట్టేస్తుంటారు. అలా అసిస్టెంట్ డైరెక్టర్లుగా పనిచేసి మంచి డైరెక్టర్లుగా పేరుతెచ్చుకున్నారు కొందరు. ఇక ఇలాంటి అనుభవం లేకుండా డైరెక్షన్ రంగంలో అడుగేయడమంటే అసాధ్యమనే చెప్పాలి. ఆ అసాధ్యాన్నే సాధ్యం చేసి చూపించారు కొందరు. కేవలం షార్ట్ ఫిల్మ్ అనుభవంతో తెలుగు చిత్ర సీమలో డైరెక్టర్లుగా సక్సెస్ అయిన ఆ దర్శకులెవరో మీరూ తెలుసుకోండి. నాని, నివేదిత థామస్, ఆది పినిసెట్టి నటించిన 'నిన్ను కోరి' ఈ ఏడాది రిలీజైన హిట్ చిత్రాల్లో చోటు దక్కించుకుంది. ఓ చక్కని ప్రేమ కథా చిత్రంగా తీర్చిదిద్దడంతో శివ నిర్వాణకి దర్శకుడిగా మంచి మార్కులే పడ్డాయి. 'వన్‌మోర్ స్మైల్', 'లవ్ ఆల్జీబ్రా' ఇలా షార్ట్ ఫిల్మ్స్ అనుభవం తనని సినీ దర్శకుడిగా నిలబెట్టింది. 'తరుణ్ భాస్కర్' పేరు చెప్పగానే వెంటనే 'పెళ్ళి చూపులు' చిత్రం గుర్తొచ్చేస్తుంది. కళలు, సంగీతం, తబలా కళాకారుడిగా ఇలా వివిధ రంగాల్లో తరుణ్‌కి ప్రవేశం వున్నా ఫిల్మ్ కెరీర్‌లో మాత్రం ఇదే తొలి చిత్రం. దీనికి ముందు 'అనుకోకుండా' షార్ట్ ఫిల్మ్ ద్వారా దర్శకుడిగా తరుణ్‌కి మంచి మార్కులే పడ్డాయి. 'లవొహాలిక్', 'షాడో', '12', 'లవ్ ఎగెయిన్' షార్ట్ ఫిల్మ్స్‌తో పాపులర్ అయ్యాడు హుస్సేన్ షా కిరణ్. చిత్రాల్లో హాస్యంతోపాటు కాస్త సీరియస్‌నెస్‌ని చొప్పించడంతో ఆరితేరిన హుస్సేన్‌ని పూర్తిస్థాయి దర్శకుడిగా మార్చిన చిత్రం 'మీకు మీరే మాకు మేమే'. 'లవ్ ఫెయిల్యూర్' బాలాజీ మోహన్‌కి దర్శకుడిగా పేరు తెచ్చిన చిత్రం. నిజానికి ఇది తమిళ్‌లో వచ్చిన ఒక షార్ట్ ఫిల్మ్. ఈ స్టోరీ లైన్ యూత్‌కి కనెక్ట్ అయిపోవడంతో ఫుల్ లెంగ్త్ మూవీగా తీర్చిదిద్దాడు బాలాజీ. ఇదే తరహాలో నారా రోహిత్ నటించిన 'రౌడీ ఫెల్లో', 'ఎక్స్‌ప్రెస్ రాజా', 'రన్ రాజా రన్', 'సూర్య వర్సెస్ సూర్య', 'ప్రేమ ఇష్క కాదల్', 'ది ఎండ్ చిత్రాలు క్రిష్ణ చైతన్య, మీర్లపాక గాంధి, సుజీత్, కార్తిక్ ఘట్టమనేని,పవన్ సడినేని, రాహుల్ సాంస్కృత్యాయన్‌లు షార్ట్ ఫిల్మ్ తర్వాత తెలుగు చిత్రసీమలో దర్శకులుగా గుర్తింపుతెచ్చుకున్నారు.

హుస్సేన్

మీర్లపాక గాంధి



పవన్

సుజిత్

శివ



బాలాజీ మోహన్

క్రిష్ణ చైతన్య

KSR021318 2
ENTERED



అంతెత్తు మనిషి

మరగుజ్జుతనమంటే చాలామంది చిన్నచూపు చూస్తారు. కానీ మ్యాథ్యూని చూస్తే అంతెత్తు ప్రతిభను ఆ పొట్టి మనిషిలో తలెత్తి దర్శిస్తారు. ఒకదాని కొకటి సంబంధంలేని క్రీడల్లో అసాధారణ ప్రతిభతో రెండు డజన్ల పతకాలను సాధించిన మ్యాథ్యూ అసాధారణ వ్యక్తి అద్భుత ప్రతిభావంతుడు. కేరళకు చెందిన అథ్లెట్ జోబి మాథ్యూ. ఇటీవల కెనడాలో జరిగిన ప్రపంచ మరుగుజ్జు ఛాంపియన్‌షిప్‌లో భారత్ నుంచి 15 మంది సభ్యులు వెళ్లగా, అందులో ఒక సభ్యుడైన మాథ్యూ అర డజను పతకాలను ఒక్కడే సాధించి తన సత్తా ఏంటో నిరూపించాడు. ఆ విజేత గురించి కొన్ని వివరాలు..



కొట్టాయంలోని పూంజర్ గ్రామంలో మధ్య తరగతి కుటుంబంలో 1976లో మ్యాథ్యూ 60 శాతం అంగవైకల్యంతో జన్మించాడు. మూడు అడుగులు ఐదు అంగుళాల ఎత్తు వరకే ఎదిగాడు. కానీ విభిన్న ప్రతిభావంతుడిగా ప్రత్యేకత సాధించాడు. 1983లో క్రీడాకారునిగా ఆటల్లో ప్రవేశించాడు. తొలిసారిగా 1994లో జోబీ జాతీయ ఆర్మ్ రెజ్లింగ్‌లో విభిన్న ప్రతిభావంతుల పోటీలో పాల్గొన్నాడు. మాథ్యూ ఆర్మ్ రెజ్లింగ్, ఫెన్సింగ్, అథ్లెటిక్స్, బాడీ బిల్డింగ్‌లో పలు పతకాలను సాధించాడు. ప్రస్తుతం భారత పెట్రోలియం కార్పొరేషన్‌లో క్రీడా శిక్షకుడిగా పనిచేస్తున్నాడు. భారతదేశంలో మొదటి వీల్ చైర్డ్ ఫెన్సర్‌గా, కరాటేలో బ్రౌన్ బెల్ట్ సాధించినవాడిగా ఖ్యాతి దక్కించుకున్నాడు. తరచూ దేశ, విదేశాల్లో జరిగే పోటీల్లో పాల్గొని పతకాలతో తిరిగొస్తున్నాడు. తన కష్టాన్ని నమ్ముకుని ఆత్మవిశ్వాసమే పెట్టుబడిగా తన ప్రస్థానాన్ని మరింత ఎత్తుకు తీసుకెళుతున్నాడు. ఇటీవల కెనడాలో సాధించిన 6 పతకాలు మ్యాథ్యూకి ఎంత మాత్రం సంతృప్తినివ్వలేదు. కారణం 2013లో జరిగిన ప్రపంచ మరుగుజ్జు ఆటల పోటీల్లో ఏకంగా ఐదు స్వర్ణాలు సాధించాడు. ఈసారి మాత్రం ఆరు పతకాల్లో రెండు స్వర్ణాలను (బ్యాడ్మింటన్, పవర్‌లిఫ్టింగ్)లోను, షాట్‌పుట్, జావెలిన్, డిస్కస్ త్రోల్లో మూడు రజతాలు, బ్యాడ్మింటన్ డబుల్స్‌లో కాంస్యం సాధించాడు. అంతకు ముందు గేమ్స్‌లో బ్యాడ్మింటన్ గేమ్స్ షెడ్యూల్ తర్వాత పవర్‌లిఫ్టింగ్, ఇతర ఈవెంట్లు జరగటంతో ఉత్సాహంగా అన్ని ఈవెంట్లలో తనదైన శైలిలో రాణించాడు. ఈసారి పవర్‌లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, షాట్‌పుట్, జావెలిన్ త్రో, డిస్క్ త్రో విభాగాల్లో వరుసగా పోటీలు జరగడంతో అతని శరీరం అలసిపోయింది. అయినా శక్తి మేరకు పోటీల్లో క్రమం తప్పకుండా పాల్గొని అదే పతకాల సంఖ్యను సాధించడం విశేషం. ఈ విషయంలో నిర్వాహకులను ఏ మాత్రం నిందించకపోవడం అతని క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా చెప్పవచ్చు.

పతకాల వేట

- 2005లో జపాన్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో జనరల్, నాన్ డిసేబుల్డ్ కేటగిరీల్లో మూడు రజతాలను సాధించాడు.
- 2008 స్పెయిన్‌లోని స్పెసీయోలో జరిగిన 29వ ప్రపంచ ఆర్మ్ రెజ్లింగ్ ఛాంప్‌లో జనరల్ కేటగిరీలో స్వర్ణం, మిచిగాన్‌లో 2013లో జరిగిన ప్రపంచ డ్వార్ఫ్ గేమ్స్‌లో ఐదు స్వర్ణాలు,
- 2013 మిచిగాన్ ప్రపంచ గేమ్స్‌లో ఐదు స్వర్ణాలు

గళమెత్తిన గొంతు...

విభిన్న ప్రతిభావంతులను అందరిలా సమానంగా చూడకపోవడంపైనే మ్యాథ్యూ విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టడం విశేషం. 'మనమెందుకు బాధ పడాలి.. మనలోని సత్తాను సమాజానికి చాటడం ద్వారా మన హక్కులను సాధించుకోవచ్చునని వేదికలపై స్ఫూర్తి నింపేందుకు ఇతడు ముందుంటాడు. పతకాలను సాధించినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరి క్రీడాకారులుగా మాక్కూడా పౌష్టికాహారం, ఇతర రాయితీలు, రివార్డులను ఎందుకివ్వడం లేదంటూ క్రీడాశాఖ మంత్రులు, కార్యదర్శులకు లేఖలను రాస్తూనే ఉన్నాడు. కానీ స్పందన లేదు. రెండు డజన్ల పతకాలను సాధించిన తనకు ఇప్పటి వరకు అర్జున లేదా ఖేల్‌రత్న ఎందుకు ప్రకటించలేదని బహిరంగంగానే నిలదీశాడు. ఆసియా స్థాయిలో పతకం తేలేకపోవడాన్ని కారణంగా చూపుతూ ప్రతిపాదనలను పంపలేదని క్రీడాశాఖ సమాధానానికి కూడా అతడు శాంతించలేదు. ప్రపంచ స్థాయిలో సాధారణ, విభిన్న ప్రతిభావంతుల, మరుగుజ్జు విభాగాల్లో కష్టపడి 23 పతకాలను సాధించిన తనకు గుర్తింపునివ్వకపోవడం బాధాకరమైన విషయమే. ప్రతభ చూపిన క్రికెటర్లను పిలిపించుకుని మరీ ప్రధాన మంత్రులు పొగడ్తలతో ముంచెత్తుతుంటే, విభిన్న ప్రతిభావంతుల్ని, మరగుజ్జుల్ని ఏనాడైనా ఈ రకంగా అభినందించలేదనే అతడి ఆవేదనను అర్థం చేసుకోవాలి. క్రీడాభిమానులు మాత్రం అతడి గొప్ప ప్రతిభను అభినందిస్తూనే ఉంటారు.

- ఈశ్వర్ నెట్టెం



ENTERED

స్నేహం ఇండెక్స్

స్ఫూర్తి 3
సౌర స్నేహితుడు

స్టార్ 4
సమాంతరంగా.. కొంకనా..

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం..........10
అంకెల్లో బతుకు

తెలుసా...............11
ప్రాణి పవర్

కవిత్వమ్..............14
పోతూ పోతూ

కథ 15
చదువుల పోటీలో

కొత్త పుస్తకాలు 18
బడుగు జీవుల వెతల గీతాలు

ప్రత్యేకం 20
గెరిల్లా తోటరాముళ్ళు

రుచి....................21
పన్నీర్ ముఖానా

బాల నేస్తాలు............23
ఫిలిప్పైన్ గద్ద

పద వికాసం........24

కోరి కోరి కొబ్బరి



అట్టమీది కథ...6



తారుమారు జీవితాలు ఆపాత చిత్రం - 12

చిరస్మరణీయులు

ఈ వారం అట్టమీది కథ ఆదర్శవంతమైన స్నేహానికి అద్దంపట్టింది. భిన్న ప్రాంతాలకు చెందిన చేగువేరా పిడెల కాస్ట్రో స్నేహితులుగా కలిసి జనవిముక్తి కోసం అవలంబించిన సాయుధ పోరాటం చరిత్రలో మహోజ్వల ఘట్టంగా నిలిచిపోతుంది. సమసమాజమే లక్ష్యంగా వారిద్దరిలో స్నేహం చిగురించటం గొప్ప సన్ని వేశం. క్యూబాలో నియంతృత్వ పాలనను అంతమొందించటంలో ఈ ఇద్దరు స్నేహితులు నిర్వహించిన పాత్ర చారిత్రాత్మకం. కాస్ట్రో ప్రభుత్వంలో మంత్రిగా చేగువేరా చేపట్టిన ప్రజా హిత కార్యక్రమాలు ఎవరికైనా ఏ దేశానికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా ఆచరణీయాలే. ప్రజల కోసం జీవించిన కాస్ట్రో ప్రజల కోసం మరణించిన చేగువేరా చిరస్మరణీయులు.

...

మానవీయ స్పృహ

ప్రముఖ రచయిత్రి సరోజిని అగర్వాల్ కూతురు మనీషా మరణంతో క్రుంగి పోకుండా ఆమె స్మృతి చిహ్నంగా ఎందరో అనాథ బాలలను అక్కున చేర్చుకుని పెంచి పెద్ద చేసి వారికి ఉత్తమ జీవితాన్ని అందించటం

ఆమెలోని మానవీయ స్పృహను వెల్లడి చేస్తున్న సరోజినీ నిజంగా అభినందనీయురాలు.

అట్టమీది కథ 'ఆ రోజుల్లో అండమాన్ జైలు' ఒళ్ళు జలదరింపచేసింది. దేశంలో స్వాతంత్ర్య పోరాటాన్ని అణచడానికి అండమాన్ జైలును ఏర్పాటు చేయటం బ్రిటీషు సామ్రాజ్యవాదుల కుటిల భావజాలానికి అద్దం పట్టింది. స్వాతంత్ర్య సమర యోధుల్ని దేశభక్తుల్ని బానిసల్ని తప్పించుకోవడానికి వీలులేకుండా అండమాన్ జైలులో నిర్బంధించి, వారిని కఠిన శిక్షలకు గురిచేసిన వైనం చదువుతుంటే భయం వేసింది. మరీ కఠినమైన విధానంలో సెల్యులార్ జైలును ఏర్పాటు చేయడం దారుణమైన విషయం. ఉద్యమంలో పాల్గొన్న వారిని నిర్దాక్షిణ్యంగా ఉరి తీయడం అమానవీయం. ఇంత మంది ఆత్మార్పణలతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలి. అదే మనం వారికిచ్చే నిజమైన నివాళి.

మంకు శ్రీను, కొప్పర్రు

విభిన్న శిఖరం

పారా క్లైంబింగ్‌లో భారత్ పేరు ఎక్కించిన మణికండన్ కుమార్ పరిచయం అబ్బురపరిచింది. అంగవైకల్యాన్ని అధిగమిస్తూ కొండలని ఎగబాకి పారా క్లైంబింగ్‌లో పతకాలు గెలుచుకోవడం అభినందనీయం. 'తల్లీ బిడ్డలు', 'శిఖరాలను తాకిన బైక్ రైడర్', 'ఆ రోజుల్లో అండమాన్ జైలు', కాంతి చిత్రాలు, 'సినిమా చూపిస్త మామా' కథ, ఓరోరి యంత్రుడా చదివించాయి. చివరి అట్ట చిత్రాలు చూపు తిప్పుకోనీకుండా చేశాయి. స్వాతంత్ర్య సమర యోధుల్ని, బానిసల్ని తప్పించుకోనీకుండా జరిగిన అండమాన్ జైలు నిర్మాణం ఆశ్చర్యపరిచింది. ఆపాత చిత్రం 'అర్ధాంగి', మరీ చింపిరి, వారానికి 150 ఆకట్టుకున్నాయి. నవ్వుల్ పువ్వుల్, కిసుక్కు చిత్రం బావున్నాయి.

వారిజ, విజయవాడ

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4,
ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్ : snehaweekly.praja@gmail.com

సొర స్నేహితుడు

పట్టెడు అన్నం కోసం ఇంటిల్లిపాదీ కష్టపడే పేద కుటుంబాలెన్నో... గుజరాత్‌కు చెందిన దినేష్ కుటుంబ పరిస్థితి ఒకప్పుడు అలాంటిదే. 40 ఏళ్ళ క్రితం బడి చదువుని పక్కన పెట్టి పని కోసం సముద్రతీరాల్లో తిరిగిన ఆ చిన్నారి ఇప్పుడో పేరొందిన పర్యావరణ వేత్త. 'నేచర్ క్లబ్'ని స్థాపించి వేలాది సొరచేపలకి రక్షణగా నిలిచాడు. జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు దినేశ్ చేస్తున్న కృషేంటో మీరూ చదివి తెలుసుకోండి.

గుజరాత్‌లోని కోడినార్‌లో దినేష్ ఓ ప్రముఖ పర్యావరణవేత్తగా అందరికీ తెలుసు. ఇప్పుడు అక్కడ జరిగే అన్ని వేడుకల్లో తనో ముఖ్య అతిథి. ఐదవ తరగతి కూడా పూర్తిచేయని దినేష్ అక్కడ ఓ పెద్ద సెలెబ్రిటీగా అవ్వడానికి తన కృషే కారణం. నిజానికి దినేష్ జీవితానికి సంబంధించిన చిన్ననాటి జ్ఞాపకాలన్నీ చేదు అనుభవాలతోనే ముడిపడి వుంటాయి. తను మాత్రం ఆ ఒడిదొడుకులకు బెదిరిపోలేదు. తన కుటుంబానికే కాదు అక్కడ జీవజాతులకూ అండగా మారడానికి కారణం లేకపోలేదు. కోడినార్ ప్రాంతానికి చెందిన దినేష్‌ది ఓ నిరుపేద కుటుంబం. ఇంటిల్లిపాది కష్టపడినా పూటగడవటం కష్టమయ్యేది. కటిక పేదరికంలో వున్న కుటుంబానికి తనూ సాయపడాలనుకున్నాడు. బడిలో మధ్యాహ్నం విశ్రాంతి సమయంలో కొన్ని గంటలు తను డాక్ యార్డ్‌లో పనికి వెళ్ళి డబ్బు సంపాదించేవాడు. ఆ డబ్బు కుటుంబ అవసరాలకి ఏమాత్రం సరిపోక ఐదవతరగతితోనే చదువుకి ఫుల్‌స్టాప్ పెట్టేశాడు. ఇక రోజు మొత్తం పనులు చేస్తూ డబ్బు సంపాదించడం మొదలు పెట్టాడు. మత్స్యకారులు తెచ్చే పెద్ద పెద్ద చేపలు వాటిని విక్రయించే దృశ్యాలతో తన రోజు గడిచేది. అలా దినేష్‌కి సొరచేపలపై ఇష్టాన్ని పెంచేసుకున్నాడు. ఓ రోజు పని కోసం సముద్ర తీర ప్రాంతానికి వెళ్లేసరికి అక్కడ ఓ ఫోటోషూట్ జరుగుతోంది. ప్రముఖ ఫిల్మ్ మేకర్ మైక్ పాండే 'షోర్స్ ఆఫ్ సైలెన్స్' చిత్ర నిర్మాణం చేస్తున్న రోజులవి. మైక్ వద్దకు పరుగెత్తు వెళ్ళాడు దినేష్. సొరచేపతో తనని ఒక ఫోటో తీయమని అడిగాడు. మైక్ తనని ఫొటో తీసేందుకు ఒక షరతుపై ఒప్పుకున్నాడు. పెద్దయ్యాక... సొరచేపలని రక్షించేందుకు తను ఏదో ఒకటి చేయాలనేది తన షరతు. ఆ షరతుకి దినేష్ ఇప్పటికీ కట్టుబడే వున్నాడు. అంతక ముందు అక్కడ ప్రతి ఏటా 1200పైగా సొరచేపలు చంపబడేవి. 1997లో అక్కడ సొరచేపల వేట నిషేధించబడింది. సొరచేపల కాలేయం, వాటిలో లభించే నూనే విదేశాలకు ఎగుమతి చేస్తారు. అలా సంపాదించే డబ్బు లక్షల్లోనే వుండడంతో అడపా దడపా వేట కొనసాగుతూనే వుండేది. ప్రాణాలకి తెగించి మత్స్యకారులు సొరచేపలని వేటాడినా నిజానికి ఆ డబ్బు చేరేది మధ్య వర్తులకే. ఇలాంటి నిజాలే దినేష్‌ని కలచివేశాయి. కొన్నేళ్ల తర్వాత గుజరాత్‌లోని ఒక ప్రముఖ సిమెంట్ కంపెనీలో రోజుకు 230రూ. వేతనంతో తనకి పనిదొరికింది. తన కుటుంబం కాస్త కుదుటపడింది. అయితే దినేష్ మాత్రం గతంలో తను మైక్‌కి ఇచ్చిన మాటని మర్చిపోలేదు. నెలలో 15 రోజులు మాత్రమే కంపెనీలో పనిచేస్తూ మిగిలిన రోజులు సొరచేపల పరిరక్షణలో గడుపుతున్నాడు. కోడినార్ ప్రాంతంలో ఒక చిన్న గదిలో తన కుటుంబంతో అద్దెకుంటూ అక్కడ సొరచేపలపై జరిగే దాడులని అడ్డుకుంటున్నాడు. 2004లో తనకి పరిచయమైన జిగ్నేష ఎమ్. గోహిల్‌తో కలిసి 'నేచర్ క్లబ్ సంస్థ'ని స్థాపించాడు దినేష్. అప్పటి నుండి సొరచేపలని రక్షించడంలో ప్రభుత్వం చేపట్టే వివిధ పరిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని దాదాపు 400కి పైగా సొరచేపలని రక్షించాడు దినేష్. సొంతగా ఓ సహాయక బృందాన్ని తయారు చేశాడు. ఈ బృందంలో అక్కడి మత్సకారులు కూడా వుండడం ఒక మంచి పరిణామం. సొరచేపల వేటపై వార్త అందితే చాలు ప్రాణాలకు తెగించి మరీ అక్కడి చేరుకుని వాటిని క్షేమంగా బతికించేందుకు ప్రయత్నిస్తోంది తన బృందం.

పర్యావరణ సమస్యలపై గుజరాత్‌లోని వివిధ ప్రాంతాల్లో అవగాహన తరగతులని నిర్వహిస్తున్నాడు దినేష్. తన బృందంతో కలిసి సముద్ర తాబేళ్ళు, వలస పక్షులు, సముద్ర జీవాలు ఇలా అక్కడి సముద్రంపై ఆధారపడి జీవించే ఎన్నో జంతుజాతులని రక్షించినందుకుగాను ప్రకృతి పరిక్షకుడు గుర్తింపుతోపాటు ఎన్నో అవార్డులనీ అందుకున్నాడు దినేష్. ప్రాకృతి నేచర్ క్లబ్‌లో పనిచేస్తున్న 200 వలంటీర్లతో కలిసి ప్రకృతి పరిరక్షణ కోసం మరో కొత్త ప్రణాళికతో ముందడుగేస్తున్నాడు దినేష్. ★

ఆమె పెంపకం అన్‌కన్వెన్షనల్ అంటారు. అంటే సంప్రదాయానికి భిన్నమైన వాతావరణంలో ఆమె ప్రపంచం విస్తరించింది. అందుకే సమాంతర చిత్రాలు సాధారణ సినిమాలకు సమాన ప్రాధాన్యతనిస్తుంది కొంకనా సేన్. అలాగే ఆమెకు ఆ రెండు విభిన్న స్రవంతుల చిత్రాల నుంచి సమాన అవకాశాలు వస్తున్నాయి. మింగుడు పడని పాత్రను ఒప్పించాలన్నా... సామాన్య పాత్ర చుట్టూ కథ నడవాలన్నా కొంకనానే ఎంపిక. ఒక్క నటనేనా ఆమె మంచి రచయిత. అదేనా ఈ మధ్యే దర్శకురాలిగా ఓ అద్భుతాన్ని అందించింది. బెంగాలీ సినీ దిగ్గజం అపర్ణ సేన్ కూతురిగా కన్నా కొంకనా సొంత ఇమేజ్ తెచ్చుకుంది. ఆ స్టార్ వివరాలు...

సమాంతరంగా కొంకనా

కోల్‌కతాలో పుట్టి పెరిగిన కొంకనా కళాశాల విద్యను ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో పూర్తి చేసింది.

- తండ్రి ముకుల్ శర్మ రచయిత, జర్నలిస్ట్. తాత చిదానంద దాస్ గుప్తా కలకత్తా ఫిల్మ్ సొసైటీని స్థాపించినవారిలో ఒకరు. తల్లిది సినీ రంగం కావడంతో కొంకనాకు చిత్రాలపై ఆసక్తి కలగడంలో వింతేముంది.
- తల్లిదండ్రులు ఆమెను ప్రధాన స్రవంతి చిత్రాలను ఎక్కువగా చూడనిచ్చేవారు కాదు. సమాంతర చిత్రాల గురించే ఇంట్లో చర్చ ఎక్కువగా సాగేది.
- 'బోల్డ్ అండ్ బ్యూటిఫుల్' లాంటి టీవీ సిరీస్‌లకే కాదు 'రామాయణ్', 'మహాభారత్' వంటి సీరియళ్లకూ తల్లి దూరం పెట్టేది. కొంకనా వ్యక్తిత్వ నిర్మాణం గురించి ఆమె ఎక్కువ శ్రద్ధ తీసుకునేది.
- అందుకేనేమో ఆమె ప్రధాన స్రవంతి చిత్రాలపై కాకుండా, గ్లామర్ రంగంలోని తళుకుబెళుకులపై కాకుండా కళకు ప్రాధాన్యముండే సమాంతర, అన్‌కన్వెన్షనల్ సినిమాలపై ఆసక్తి పెంచుకుంది.
- మాస్కో, ఈజిప్ట్ వంటి అనేక దేశాల్లో జరిగే చిత్రోత్సవాలకు తల్లితో కలసి వెళ్లడం వల్ల అంతర్జాతీయ చిత్ర ప్రపంచం గురించి అవగాహన కలిగింది.
- ఆమెకు ఐదేళ్లుండగా తల్లిదండ్రులు విడిపోవడం.. తల్లి సొంత కాళ్లపై నిలబడటం వంటివి ఆమెను ప్రభావితం చేశాయి.
- ఆ కోవలోని 'ఏక్ జె అచ్చే కన్యా' (2001) చిత్రం ద్వారా బెంగాలీ చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా ప్రవేశించింది.
- అంతకు ముందే 1983లో 'ఇందిర' అనే చిత్రంలో బాలనటిగా నటించింది.
- బాలీవుడ్‌లోను అవకాశాలు దక్కించుకున్న కొంకనా 'మిస్టర్ అండ్ మిసెస్ అయ్యర్' (2002)తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యింది. ఉత్తమ నటిగా జాతీయ చిత్ర పురస్కారాన్ని అందుకుంది.
- 2005లో వచ్చిన 'పేజ్ 3' చిత్రం ఆమెకు గుర్తింపునిచ్చింది. '15 పార్క్ ఎవెన్యూ', 'ఓంకారా', 'లైఫ్ ఇన్ మెట్రో', 'లక్ బై చాన్స్', 'నేమ్‌సేక్', 'వేక్ అప్ సిడ్', 'గోయ్నార్ భక్షో', 'ఏక్ థి దయాన్', 'తల్వార్', 'అకీరా' వంటి చిత్రాల్లో ఆమె చేసిన పాత్రలు అన్‌కన్వెన్షనల్‌గానే ఉంటాయి. అవి పక్కా బాలీవుడ్ కమర్షియల్ చిత్రాలైనా.
- ఈ మధ్య వచ్చిన అలంకృత శ్రీవాత్సవ సంచలనాత్మక చిత్రం 'లిప్‌స్టిక్ అండర్ మై బుర్ఖా'లో సాహసోపేతమైన పాత్రను పోషించింది. ఎన్నో సవాళ్లను ఎదుర్కున్న ఆ చిత్రం ఫెమినిస్ట్ చిత్రంగా ప్రచారం పొందింది. ఆ కారణంతోనే తొలుత సెన్సార్ బోర్డు విడుదలకు అంగీకరించకున్నా విదేశాల్లో ఆదరణ పొంది విమర్శకుల ప్రశంసల్ని అందుకోవడంతో గత నెలలోనే ఇక్కడా విడుదలకు అడ్డంకులు తొలగిపోయాయి.

- ఈ చిత్రంలోని పాత్రకు మెల్‌బోర్న్‌కు చెందిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ నటి పురస్కారం దక్కింది.
- ఆమె తొలిసారి దర్శకత్వం వహించిన సమాంతర చిత్రం 'ఎ డెత్ ఇన్ ది గూంజ్'కు కూడా పురస్కారాలు రావడమే కాక ఉత్తమ దర్శకురాలిగా కొంకనా ఎంపికై సత్తా చాటింది. ఈ సినిమాతో తన తల్లిలా ఫిల్మ్ మేకర్ అవ్వాలన్న కల నెరవేరింది.
- సైకలాజికల్ అడ్వెంచర్‌గా సాగే ఈ చిత్రానికి ఉత్తమ ఊహాత్మక అంశంలో ఉత్తమ చిత్రం అవార్డుని మెజాయిక్ మిస్సాఫ్ చిత్రోత్సవం అందించింది.
- 'ది సౌండ్ ఆఫ్ మ్యూజిక్', 'మేరీ పాపిన్స్', సత్యజిత్ రే, ఇంగ్మర్ బెర్గ్‌మన్‌ల ప్రభావం ఆమె మీద తీవ్రంగా ఉంటుంది.
- ప్రఖ్యాత రచయిత జునోట్ డియాజ్ రాసిన చిట్టి కథల మూడో సంకలనం 'హుక్డ్ టు ఇట్, థిస్ ఈజ్ హౌ యూ లూస్ హర్' అనే పుస్తకమంటే కొంకనాకు ఇష్టం. ఓ జంట బంధంలో ఎదురయ్యే ఆటుపోట్లు, పరిస్థితులు, పరిణామాలపై ఒకదానికొకటి సంబంధముండే కథలివి.
- మిస్టరీ నవలల్ని ఎక్కువగా ఇష్టపడే కొంకనా షెర్లాక్ హోమ్స్ సిరీస్‌ను, అగాథా క్రిస్టీ రచనలను చదివేది. ఎనిడ్ బ్లైటన్ రచనలను తెగ చదివేది కానీ మిగతా సాహిత్య ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు తండ్రి, తల్లి ప్రయత్నించారు.
- సొనాటా చిత్రానికి పనిచేస్తున్న అపర్ణ సేన్‌కు కొంకనా దర్శకత్వ పరిచయంతో 2017 ప్రత్యేక ఏడాదిగా మారింది.

\- జేఎస్

నవ్వుల్ - పువ్వుల్

మత్తు మందు

వెంగళప్ప: ఏ మందూ వేసుకోకుండానే ఏంటో మత్తుగా వుంది డాక్టర్.

డాక్టర్: ఇది నిమిషాల్లో అంతా నార్మల్ అయిపోతుంది లేండి.

వెంగళప్ప: అదెలా?

డాక్టర్: మీరు కట్టాల్సిన బిల్లు వస్తోంది.



టీచర్: రామూ వాయిదా వేయడానికి ఒక ఉదాహరణ చెప్పు?

స్టూడెంట్: జవాబు రేపు చెబుతాను టీచర్.

టీచర్: ఆ...

శ్రమజీవి

మొదటి దొంగ: గోడ దూకి బైటికి వెళ్ళావు కదా ఏం దొరికింది?

రెండో దొంగ: ఏమీ దొరక లేదు

మొదటి దొంగ: ఎందుకని

రెండో దొంగ: బయటి కొచ్చాక చూశా ఇంటి ముందు టూలెట్ బోర్డును.

అతితెలివి



చంటి: అరేయ్.. బంటి పెన్నివ్వవా రేపు ఇచ్చేస్తాను.

బంటి: ఇప్పుడు నా దగ్గర కూడా లేదు. రేపు ఇస్తాను

చంటి: మరి రేపు ఎలా ఇస్తావ్??

బంటి: నువ్వు ఇస్తానని చెప్పావు కదా.!

క్వాలిటీ

సరోజ: ఎంత నాణ్యమైన పాలయితే మాత్రం మరీ ఇంత రేటు పెంచాలా??

సుబ్బయ్య: మినరల్ వాటర్ రేటు పెరిగిందమ్మా.!

కిసుక్కు

టీచర్: రాజు బడికి ఇంత పొద్దెక్కి వచ్చావేంటి?

చింటు: పొద్దెక్కి రాలేదు. సెకిలెక్కి వచ్చా టీచర్.

టీచర్: ఆ.

కిసుక్కు చిత్రం



ఏంటీ హోమ్ వర్కా..! అందుకే మేం బడి పెట్టుకోలేదు భయ్యా!

నాకు నచ్చిన చిత్రం

ఇల్లస్ట్రేటర్ : మార్కో మెల్‌గ్రాటి

సేకరణ : పి.బాలు, మచిలీపట్నం

కోరి కోరి కొబ్బరి

కొబ్బరి కాయను నారికేళం అని, టెంకాయ అని కూడా అంటారు. కానీ దానిని శ్రీ ఫలం అని అంటారని చాలా మందికి తెలియదు. కొబ్బరి చెట్టును కల్పవృక్షం అని కూడా అంటారు. ఎందుకంటే కొబ్బరి తైలం నుంచి కొబ్బరి పూల వరకు... కొబ్బరి ఈనె నుంచి కొబ్బరి బెరడు వరకు ప్రతిదీ మనకు పనికివచ్చేదే. తాటి చెట్టు లాగా కొబ్బరి చెట్టులో కూడా ప్రతి భాగమూ మనకు ఉపయోగ పడుతుంది. అందుకే కోరి కోరి కొబ్బరినే పెంచుకోవడానికి చాలామంది ఇష్టపడతారు. కోనసీమ అందాల్ని కోరుకున్నా.. కేరళ ఘుమఘుమల్ని కోరుకున్నా.. కొబ్బరి వాసన ముందుగా తగులుతుంది. ఈ సందర్భంగా కొన్ని కొబ్బరి పూలతో... సెప్టెంబర్ 2న ప్రపంచ కొబ్బరి దినోత్సవాన్ని వేడుక చేసుకుందాం.

కాకర్లమూడి విజయ్
dr.kyajiv@gmail.com

ప్రతి సెప్టెంబర్ 2న ప్రపంచ కొబ్బరి దినోత్సవం జరుపుకోవడం పరిపాటిగా మారింది. ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో మొదటి స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేను సెప్టెంబర్ 2న జరుపుకుంటున్నా మన దేశం కూడా ఆ సంఘంలో సభ్యురాలు కావడం.. మనకూ కొబ్బరి మీదే ఓ రాష్ట్రం ఉండటం.. మన రాష్ట్రంలో కోనసీమంతా కొబ్బరి పరిమళాల్ని వెదజల్లడంతో ఆ దినోత్సవం ఇక్కడా ప్రత్యేకమైపోయింది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కొబ్బరి సాగు రైతుల సమక్షంలో కొబ్బరి కాయల వాడకం ప్రాముఖ్యంపై ప్రజలకు తెలియజేయడం, కృత్రిమ శీతల పానీయాల కన్నా కొన్ని రెట్లు మెరుగైన సహజసిద్ధమైన కొబ్బరి నీళ్లు తాగడంలో ప్రయోజనాలు వివరించడం, కొబ్బరి పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం వంటివి 'కోకోనట్ డే' ఉత్సవాల ప్రధాన లక్ష్యం. 'ది ఏషియా- పసిఫిక్ కొకోనట్ కమ్యూనిటీ' అనే అంతర్జాతీయ సంస్థని 1969 సెప్టెంబరు 2న ఇండోనేషియా రాజధాని జకార్తాలో స్థాపించారు. కొబ్బరి ఉత్పత్తులను మరింత పెంచి, దాని ప్రాధాన్యాన్ని తెలపడమే దాని లక్ష్యం. ఆ సంస్థ 35వ వార్షికోత్సవం నుంచి 'కోకనట్ డే' ప్రత్యేకంగా జరుపుతోంది.



చెట్టూ.. పుట్టుక

ఈ భూమి మీద మనకంటే ముందే చెట్లు పుట్టాయి. నిజానికి మన పుట్టుకకి కారణం కూడా అవే అయ్యాయి. మనకి ప్రాణ వాయువూ, ఆహారమూ రెండూ అవే అందించాయి. మనం అభివృద్ధి చెందే కొద్దీ అవి మరిన్ని రకాలుగా మనకి ఉపయోగపడటం ప్రారంభించాయి. మన ఇళ్ళు, పరికరాలు, ఔషధాలు ఒకటేమిటి మన జీవితాలకి అవసరమైన అన్ని సౌకర్యాలనూ చెట్లు అందిస్తూ వస్తున్నాయి. చెట్లు అనగానే రహదారుల వెంట నాటే చెట్లో, పంటల చెట్లో గుర్తుకు వస్తాయి గానీ అస్సలు తట్టని చెట్టు ఇంకోటి వుంది. అదే కొబ్బరి చెట్టు. మిగతా అన్ని చెట్ల కన్నా మనకి

సంపూర్ణంగా, సమగ్రంగా ఉపయోగ పడే చెట్లు తాడి, కొబ్బరి. విచిత్రమేమిటంటే ఈ రెండు చెట్లు ఎటువంటి ప్రత్యేక సంరక్షణ ఎక్కువ అవసరం లేకుండా అలా గాలికి (నీటికి అనాలేమో!) పెరిగేవి. వీటి కోసం తోటలు వంటివి కొంత కాలం వరకూ లేవు. (తాడికి ఇంకా లేవు). కొబ్బరి చెట్లు సముద్ర తీరాలపై నీటికి కొట్టుకొచ్చిన కాయల నుండి పుట్టి, పెరిగి, ఒరిగి పోతాయి. ఇప్పటికీ ఆ విధంగా జరుగుతోంది. కానీ కొబ్బరి వల్ల లాభాలను అర్థం చేసుకున్న మనిషి వాటిని ప్రత్యేకంగా చూడటం మొదలెట్టాడు. వాటిని సాగు చేయడం ప్రారంభించాడు. వాటిలో కొత్త కొత్త వంగడాలను రూపొందించాడు. మొక్కలు నాటడం నుండి, కాయలు దించడం, వాటిని ఒలవడం, కోప్రా (ఎండు కొబ్బరి) చెయ్యడం, నూనె తియ్యడం వంటి పనులు ఏకంగా పరిశ్రమలే అయ్యాయి. ఇక కొబ్బరి పీచు తాలూకు పరిశ్రమలైతే విశేషంగా విస్తరించాయి. అతి సాధారణ మైన చీపుళ్ళ నుండి అతి సుందరమైన కళాకృతుల వరకూ కొబ్బరి ఆకు, కొబ్బరి ఈన, కొబ్బరి పీచు, కొబ్బరి చిప్ప వరకు



అన్నీ అవసరాలయ్యాయి.

ఉప్పు నీటిని తాగి తీపిని పంచి..

సముద్ర క్షార జలాలను తాగి పెరిగిన కొబ్బరి చెట్టు తన కాయలలో అతి తియ్యని మధురమైన, స్వచ్ఛమైన జీవ జలాన్ని తయారుచేసుకోవడం ఒక వింత. నీటిలో తేలడానికి అనువుగా విత్తనం చుట్టూ రక్షణ వలయంగా పీచు, ఇంకా గింజ చుట్టూ గట్టి పొర, డానికి మూడు 'కళ్ళు', గింజ లోపల స్వచ్ఛమైన తెలుపు కండ, దాని తరువాత నీరు... ఇన్ని విశేషాలు గల కాయలు (తాటి కాయ మినహా) లేవు. అదేంటో, కొబ్బరిని కాయ అనే అంటారు.. పండు ఎప్పటికీ కాదేమో! మామిడి పండుని పళ్ళలో రారాజు అని పిలుచుకున్నా... కొబ్బరి కాయని మాత్రం సమృద్ధికి, సంపదకి, శుభానికి, పవిత్రతకు చిహ్నంగా చూస్తారు. కొబ్బరి కాయలు కాలాతీతంగా అన్ని కాలాలలోనూ లభిస్తాయి. అందుకే దీనిని కాయల్లో చక్రవర్తి అనాలేమో!

కొబ్బరి సంస్కృతి.. కథ



మన దేశ సంస్కృతిలో కొబ్బరికి ప్రాశస్త్యం తెలియనిదీ, కొత్తదీ కాదు. ఆఫ్రికా, ఆసియాప్రాంత ప్రజలకి కొబ్బరి సంతానానికి సంకేతం. కొంత మంది ఇంట్లో పుట్టిన ప్రతి సంతానానికీ గుర్తుగా ఒక కొబ్బరి చెట్టు నాటుతారు. ఫిలిప్పీనీయులు అసలు మానవ ఆవిర్భావమే... ఒడ్డుకు కొట్టుకొచ్చిన ఒక మగ, ఒక ఆడ కొబ్బరి కాయల నుండి మొదలైందని నమ్ముతారు. పాలినీషియా ప్రాంత ప్రజలు ఎక్కడైతే సముద్ర ఘోష, మనుషుల గొంతు వినబడుతుందో అక్కడే కొబ్బరి పెరుగుతుందని విశ్వసిస్తారు.

టోంగా సంస్కృతిలో కొబ్బరి చెట్టు పుట్టుక తాలూకు కథ ఒకటి ప్రాచుర్యంలో వుంది. ఒక టోంగా ద్వీపంలో హీనా అనే అందమైన యువతి ఉండేది. ప్రతి రోజూ ఆమె దగ్గరలోని తటాకంలో స్నానం చేసేది. ఒక రోజు అలా చేస్తున్న తనను తదేకంగా చూస్తున్న ఒక 'ఈల్' చేపని ఆమె గమనించింది. ఆ చేప ఆమెను ప్రేమించి, పెళ్లి చేసుకుందామని అంది. ఆమె కూడా సరే అంది. కానీ ఆమె తల్లిదండ్రులు అందుకు ఒప్పుకోలేదు. హీనా తండ్రి ఆ చేపను పట్టుకుని చంపే ముందు చివరిసారిగా హీనా దగ్గరికి తీసుకెళ్ళాడు. చేప తన తలను ఆమె ఇంటి పెరటిలో పాతమని వేడుకుంటుంది. అలాగే చేస్తాడు హీనా తండ్రి. ప్రతి రోజు హీనా ఆ ప్రదేశంలో కూర్చుని, తన చేప ప్రియుడిని తలచుకుంటూ కన్నీరు కారుస్తూ వుండేది. కొంత కాలానికి చేప తల పాతిన స్థలంలో ఒక చిన్న మొలక కనిపించింది. ఆ సమయంలోనే హీనా గర్భవతి అని గుర్తించింది. మొక్క పెరుగుతున్న కొద్దీ హీనాలో శిశువూ పెరుగుతూ వచ్చింది. కొంతకాలానికి హీనా ఒక మగ పిల్లాడికి జన్మనిచ్చింది. పూర్తిగా పెరిగిన చెట్టు కొబ్బరి చెట్టు అయ్యింది. పెరిగిన పిల్లాడు ఆ కొబ్బరి చెట్టు పైకి పాకి, కొబ్బరి కాయలను తెంపేవాడు. ఆ కాయలలో హీనా తన చేప ప్రియుడి రూపం చూసుకునేది. మూడు గుర్తులు కనిపించాయి: రెండు కళ్ళు, ఒక నోరు. ఇది కల్పిత కథే అయినా వారి సంస్కృతిలో కొబ్బరి చెట్టుకు ఎంత ప్రాధాన్యత ఉందో చెప్పే కథ ఇది.

ఖర్జూరం, వక్కలు అన్నదమ్ములు

కొబ్బరి చెట్లు 'పాం' అనే జాతికి చెందినవి. వక్కలు, ఖర్జూరాలు, ఈత, మనం ఇటీవల వాడకం ప్రారంభించిన 'పామాయిల్' చెట్లు కూడా ఈ జాతి చెట్లే. క్విండియోవాక్స్ పాం అనే చెట్టు దాదాపు రెండు వందల అడుగుల ఎత్తు పెరుగుతుంది. ఫిలిప్పీన్స్‌లో కొబ్బరి చెట్టుని 'జీవ వృక్షం' అనీ, మలేసియాలో 'వెయ్యి ఉపయోగాల చెట్టు' అనీ పిలుచుకుంటారు.

కేరళ కొబ్బరి

కొబ్బరి అనగానే మన తెలుగు రాష్ట్రాలలో కోనసీమ ఎలాగో మన దేశంలో కేరళ అలాగ గుర్తు వస్తుంది. అసలు కేరళ అనే పేరే కొబ్బరికి సంబంధించింది. 'కేర' అంటే కొబ్బరి చెట్టు.. 'ఆళం' అంటే నేల. కొబ్బరి కేరళ సంస్కృతిలో భాగం అయిపోయింది. వాళ్ళ వంటలలో కూడా కొబ్బరి నూనె వాడకం చెప్పుకోదగ్గది. ఇక ఆ ప్రాంత వాసుల చక్కని, చిక్కని, నల్లని కురుల రహస్యం వాళ్ళు వాడే కొబ్బరి నూనెలోనే

ఉందనుకుంటారు.

కొబ్బరి పీత!

కొబ్బరి కాయలంటే మనకే కాదు, పీతలకీ మహా ఇష్టం. 'బిర్గస్లాత్రో' అనే ఒక రకమైన పీత నేలపై జీవించి వున్న అతి పెద్ద ఆర్థ్రోపోడా జీవి. ఇది మూడు అడుగుల వరకూ పెరగగలదు. దీని బరువు నాలుగు కిలోలు వుంటుంది. ఈ పీత కొబ్బరి చెట్లను సునాయాసంగా ఎక్కేసి, అంత గట్టిగా వుండే కొబ్బరి కాయలను చక చకా వొలిచేసి, లోపలి కొబ్బరిని తినేసి వస్తుంది. మనం కూడా వొట్టి వేళ్ళతో కొబ్బరిని వొలవలేము! అందుకే ఈ పీతను దొంగ పీత, కొబ్బరి పీత అంటారు. ఇది మన దేశ సముద్ర తీరాలలో, పసిఫిక్ సముద్ర తీరాలలో కనిపిస్తుంది.

కాయలో పువ్వు

పువ్వు నుండి కాయ వస్తుంది గానీ కాయలో పువ్వేంటి అనుకుంటున్నారా? కొబ్బరి కాయ నేలపై పడి మొలకెత్తే ముందు దాని లోపల కొన్ని మార్పులు జరుగుతాయి. లోపలి నీటిని, కొబ్బరిని తీసుకుని కొత్త మొక్క రూపు దిద్దుకుంటుంది. ఆ క్రమంలో ఒక తెల్లని, మెత్తని 'పువ్వు' లాంటి పదార్థం ఏర్పడుతుంది. దానిని మనం కొబ్బరి పువ్వు అంటాం. తినడానికి అది చాలా రుచిగా వుంటుంది కూడా!

కొబ్బరి కల్లు

తాటి కల్లు తెలుసు గానీ కొబ్బరి కూడా కల్లు ఇస్తుందా? కొబ్బరిపూత వుండే ప్రాంతంలో కోత పెట్టి, వచ్చిన ద్రవాన్ని తాగుతారు. తాజా ద్రవం చాలా పౌష్టిక పదార్థాలతో వుంటుంది.

కొబ్బరి మొవ్వ

ఇంకా పూర్తిగా విచ్చుకోని లేత ఆకులు కూడా తినడానికి ఉపయోగిస్తారు. కానీ మొవ్వని కోసేస్తే చెట్టు చనిపోతుంది. అందుకే మొవ్వతో చేసే వంటకాన్ని 'మిలియనీర్స్ సలాడ్' అంటారు.

కొబ్బరిలో రకాలు

నిజానికి కొబ్బరి చెట్లలో రెండే రెండు రకాలున్నాయి: పొడవు, పొట్టి.

పొడవు చెట్లు దాదాపు వంద అడుగుల ఎత్తు పెరుగుతాయి. నాటిన ఎనిమిది నుండి పది ఏళ్ళలో కాపుకి వస్తాయి. ఈ చెట్లు సుమారు తొంభై ఏళ్ళ వరకూ జీవిస్తాయి. వీటి కాయలు గుండ్రంగా, పొడవుగా, పచ్చగా, పసుపుగా, నారింజ రంగుల్లో ఉంటాయి. మళ్ళీ ఈ రకంలో అనేక ఇతర రకాలూ వున్నాయి.

పొట్టి చెట్లు ఏడు మీటర్ల వరకూ పెరుగుతాయి. పొడవు చెట్ల కంటే త్వరగా కాపుకి వస్తాయి. అంటే మూడు నాలుగేళ్ళలో. కానీ ఇవి ఎక్కువ కాలం బతకవు. వీటి ఆయువు సుమారు యాభై ఏళ్ళు. వీటి కాయలు కూడా చిన్నగా వుంటాయి, అన్ని రంగులలో వుంటాయి.

ఈ రెండు సహజమైన రకాల నుండి శాస్త్రీయంగా రూపొందించిన హైబ్రిడ్ రకాలూ ఉన్నాయి. ఇవి త్వరగా కాపుకి రావడమే కాకుండా ఎక్కువ దిగుబడిని అందిస్తాయి.

పసిఫిక్ ద్వీపాలలో పెరిగే 'నియు అఫా' అనే రకం కొబ్బరి కాయలు అతి పెద్ద రకాలని అంటారు. ఒక్కో కాయా దాదాపు అడుగున్నర పొడవు పెరుగుతుంది.

ఈ



జాతి చెట్టు

నాటిన అయిదారు ఏళ్ళకి కాపుకి వస్తుంది. ఒక్కో గుత్తిలో పది నుండి పద్నాలుగు కాయలుంటాయి.

కొబ్బరి నీళ్ళు మనకి దాహం తీర్చడానికీ, ఆరోగ్యానికీ ఉపయోగపడతాయని తెలుసు. అవే నీళ్ళను మొక్కల పెంపకంలో కూడా వాడవచ్చు. కొమ్మలు నాటే ముందు వాటి చివరలను కొబ్బరి నీటిలో ఉంచితే కొమ్మలు త్వరగా వేళ్ళూనుతాయి. అందుకోసం రసాయన ద్రవాలూ, పొడులూ అవసరం లేదు.

కోకో నవ్వు

కొబ్బరి చెట్టు పుట్టుక విషయంపై అనేక వాదనలున్నాయి. దాదాపు కోటిన్నర ఏళ్ల నాటి కొబ్బరి కాయ శిలాజం న్యూజిలాండ్‌లో కనిపించడంతో అక్కడే పుట్టిందని చెబుతారు. సముద్రంలో మూడు నాలుగు నెలలు తేలుతూ ఉన్నా కూడా ఇది మొలకెత్తుతుంది. ఇప్పుడు 86 దేశాల్లో కొబ్బరి చెట్లు ఉన్నాయి. అతి పెద్ద విత్తనం కొబ్బరికాయే. పసిఫిక్ మహా సముద్రం, హిందూ మహా సముద్రం ప్రాంతాలలో కనిపించే రెండు రకాల కొబ్బరి చెట్ల నుండి సుమారు 1,300 రకాల కొబ్బరి కాయలు వచ్చాయి. ఒక్కో కొబ్బరి చెట్టు 100 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది. ఆయువు సుమారు నూట ఇరవై ఏళ్ళు. దాదాపు అరవై ఏళ్ళ వరకూ కాయలను ఇస్తుంది. పదహారవ శతాబ్దంలో పోర్చుగీస్ నావికులు మొదటిసారి కొబ్బరి కాయను చూసి ఆశ్చర్యపోయారు. పైన పీచుని తీసి చూస్తే మూడు కళ్ళు వున్న కాయ కనిపించింది. వారికి అది నవ్వుతున్న మనిషి మొహంలా కనిపించింది. దాంతో వాళ్ళు దానికి 'కోకో' అని పేరు పెట్టారు. కోకో అంటే నవ్వు మొహం. ఈ పదం 1555లో నిఘంటువుల్లో చేరింది.

కొబ్బరి వెన్నెల

మన దేశంలో మహారాష్ట్ర, కేరళలో కొబ్బరికాయ కోసం ఒక విశేషమైన పండగ వుంది. దాని పేరు నర్లీ పూర్ణిమ లేదా నారియల్ పూర్ణిమ. శ్రావణ మాసంలో వచ్చే పూర్ణిమ రోజు ఈ పండగ జరుపుకుంటారు. మత్స్యకారులు సముద్ర, వరుణ



దేవుళ్ల కోసం ఈ పండగను ఆచరిస్తారు. ఈ సంబరాలలో భాగంగా వాళ్ళు కొబ్బరి కాయలను సముద్రంలోకి వదులుతారు.

కోనసీమ కొబ్బరి

తెలుగు వారికి కొబ్బరి అనగానే కోనసీమ గుర్తుకు వస్తుంది. ఉభయ గోదావరి జిల్లాలు విరివిగా కొబ్బరి పండిస్తే, తూర్పు గోదావరి జిల్లానే మొత్తం రాష్ట్ర పంటలో సగం వరకూ పండిస్తుంది. అందులోనూ ఎక్కువ వాటా కోనసీమదే. నేల నాణ్యత, అధిక తేమ, వర్షపాతం వంటి అంశాలు కోనసీమలో కొబ్బరి సాగుకు ఎంతగానో తోడ్పడతాయి. పైగా అక్కడి కొబ్బరి రైతులు కొబ్బరి చెట్లతో అవినాభావ సంబంధం కలిగి వుంటారు. వాటిని తమ కుటుంబ సభ్యుల లాగ చూసుకుంటారు. నిజానికి ఒక కొబ్బరి చెట్టు నలుగురు కొడుకులతో సమానం అని వాళ్ళు భావిస్తారు. అంటే, ఒక కొబ్బరి చెట్టు వుంటే కుటుంబాన్ని సునాయాసంగా వెళ్ళదియ్యవచ్చు. అయితే ఇప్పుడు ఇప్పుడు కోనసీమలోని కొబ్బరి పండించే పదహారు మండలాలలో కొబ్బరి సాగు తగ్గుతోంది. ప్రభుత్వ పరంగా సరైన ప్రోత్సాహం లేక రైతులు నిరుత్సాహ పడుతున్నారు. అదీకాక సకాలంలో కురవని వర్షాలూ, తుపానులు ఇతర వాతావరణ ప్రతికూలాంశాలూ కూడా లాభాలను మింగేశాయి. వీటికి తోడు పక్కనున్న కేరళ, తమిళనాడు నుండి మన రాష్ట్రాలలోకి చవకగా వచ్చి పడుతున్న కొబ్బరి కాయలతో రైతుల నెత్తి మీద కొబ్బరి కాయ పడ్డట్టే అయ్యింది.

ఎకరానికి పది వేల కాయలు కాయించే కోనసీమలో కొబ్బరి పంటను ఆధారం చేసుకుని విశేష నైపుణ్యాలు అభివృద్ధి అయ్యాయి. కొబ్బరి చెట్లు ఎక్కేవాళ్ళు, కొబ్బరి కాయలను వొలిచే వాళ్ళు వంటి ప్రత్యేకమైన పనివాళ్ళు ఇప్పుడు తగ్గుముఖం పడుతున్నారు.

కొబ్బరి విశిష్టత తెలుసుకుని దాని వినియోగం మరింత పెరిగితే కోనసీమల కొబ్బరిసీమల కష్టాలు తీరతాయి. మన ఆరోగ్యం పెరుగుతుంది. ఇంకేం మీ ఇంట ఇంకో కొబ్బరి కాయ కొట్టండి. ★

కొబ్బరి 'పచ్చడి'

ప్రపంచంలో ఫిలిప్పీన్స్, ఇండోనేషియాల తర్వాత మనదేశంలోనే కొబ్బరిసాగు ఎక్కువ జరుగుతోంది. ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే మొత్తం పంటలో పద్దెనిమిది శాతం మనదేశంలోనే పండుతుంది. భారత్‌లో దీని వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నవారు కోటిమందికిపైనే. మన జాతీయ ఉత్పత్తిలో కొబ్బరి వాటా ఏడు వేల కోట్ల రూపాయలు. తమిళనాడు, కేరళలోనే అధికంగా కొబ్బరి సాగు చేస్తున్నారు. ఏటా సుమారు 3370 కోట్ల కొబ్బరి కాయలు పండుతాయి. మన దేశంలో పండే కొబ్బరి పంటలో యాభై ఏడు శాతం గృహేతర సంబంధ కార్యాలకు, ఎనిమిది శాతం ఎండు కొబ్బరి కోసం, మిగతా పంట నూనె తీయటం కోసం ఉపయోగించడం జరుగుతుంది.

కల్పవృక్షం

కొబ్బరి చెట్టు నిజంగానే కల్పవృక్ష సమానం. మన జీవనంలో కొబ్బరి చెట్టుకు ప్రత్యేకమైన స్థానం ఉంది. పచ్చి కొబ్బరి నుండి ఎండు కొబ్బరి వరకూ అనేక రకాలుగా కొబ్బరిని వంటలలో వాడటం, కొబ్బరి నూనె, కొబ్బరి నీరు దివ్య ఔషధాలుగా ఎన్నో పోషక విలువలు, ఔషధ విలువల సమ్మేళనం. కొబ్బరి పీచుతో కార్పెట్లు, కాయిర్ పరుపులు, తాళ్ళు తయారు చేస్తారు. కొబ్బరి మట్టలు వంట చెరకుగా ఉపయోగిస్తారు. కొబ్బరి ఆకులు చాపలు గ్రామాలలో ఉపయోగిస్తారు. కొబ్బరి ఆకు ఈనెలతో చీపుర్లు తయారు చేస్తారు.

- కొబ్బరి గుజ్జులో 46 శాతం తేమ, 37 శాతం కొవ్వు, మిగతా శాతం లవణాలు, ప్రొటీన్లు ఉంటాయి.
- ఒడిశా తూర్పు ప్రాంతంలో కొబ్బరి గుజ్జు ఎక్కువలేని కొబ్బరి బోండాలు దొరుకుతాయి.
- కొబ్బరి ప్రొటీన్లలో అధిక శాతం అమినోయాసిడ్లు ఉన్నాయి.
- ఎండు కొబ్బరి నుండి తీసిన కొబ్బరి నూనెలోని కీటోన్, లాక్టోన్, ఆల్కాహాలు వల్ల ఆ నూనెకు ప్రత్యేక వాసన వస్తుంది.
- ఆరోగ్య పరంగా చూస్తే నట్స్‌తో పోలిస్తే కొబ్బరిలో సంతృప్తికరమైన కొవ్వులు ఎక్కువ. అందులో ఆరోగ్యానికి మేలు చేసే లారిక్ ఆమ్లం చాలా ఎక్కువ. ఇది మోనోలారిన్‌గా మారి అంటువ్యాధులు రాకుండా అడ్డుకుంటుంది.
- లాక్టోజ్ పడని చిన్నారులు, గర్భిణులకు కొబ్బరి నీళ్ళు, కొబ్బరి రుబ్బి తీసిన పాలను తీసి ఇస్తే గ్లూకోజ్‌లా పనిచేస్తుంది.
- లేత కొబ్బరి బొండాల్లో 90 నుంచి 95 శాతం నీరు, 24 కేలరీల శక్తి ఉంటుంది. వంద గ్రాముల కొబ్బరి నీటి నుంచి 17.4 కేలరీల శక్తి లభిస్తుంది.
- కొబ్బరి నీరు శరీరాన్ని చల్ల బరచడమే కాకుండా జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలను నివారిస్తుంది. ముఖ్యంగా అతిసార వ్యాధి బాధితులు ఆ సమస్య నుంచి బయటపడేందుకు కొబ్బరి నీటిని తీసుకుంటే మంచిదని వైద్యులు చెబుతున్నారు.
- మూత్రపిండాలు, మూత్ర నాళాలలో ఏర్పడే రాళ్లను కరిగించే గుణం కొబ్బరి నీటిలో ఉంది.
- కొబ్బరి నీళ్ళు తరచుగా తీసుకునే వారికి హెపటైటిస్‌కు దారితీసే యాంటిజైన్‌లు ఉత్పత్తి కాకుండా ఎదుర్కొనే యాంటీ బాడీలు ఉత్పత్తి అవుతాయని కనుగొన్నారు.
- అండమాన్ నికోబార్ దీవుల్లో 20వ శతాబ్దం వరకు కొబ్బరికాయల్ని వస్తు మారకంగా వాడేవారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో సెలైన్ దొరకక కొబ్బరి నీటినే సెలైన్ గా వాడారు.

- కొబ్బరికాయలను మన దేశంలో దాదాపు 3,000 ఏళ్ళ క్రితమే వాడేవారని తెలుస్తోంది.
- మాల్దీవుల జాతీయ వృక్షం కొబ్బరి చెట్టు.
- మామూలుగా కొబ్బరి నూనె ఎండ బెట్టిన కొబ్బరి (కొప్రా) నుండి తీస్తారు. పచ్చి కొబ్బరి నుండి కూడా నూనె తీయవచ్చు. దానిని కోల్డ్ ప్రెస్డ్ ఆయిల్ లేదా వర్జిన్ ఆయిల్ అంటారు.



'సెల్ఫీ' క్లాస్..!

ఇంటి బాత్రూమ్‌ల నుంచి పబ్లిక్ పాయింట్ల వరకు మనకు కనిపించే దృశ్యం సెల్ఫీ. సెల్ఫీల వల్ల కొందరు చస్తున్నా అది లేకుండా బతకలేమనే నార్సిస్ట్‌లెక్కువయ్యారు. వీరిది సొంత చిత్రం తీసుకునే సరదాగా కన్నా ఆగడాల్లానే కనిపిస్తోంది. వీటినే కట్టిపెట్టేసేందుకు స్టెఫనీ లీహ్ రోజ్ ప్రయత్నిస్తోంది. ఆమె ప్రయత్నం కూడా ఓ ఆగడంలానే కనిపిస్తోంది. 'సెల్ఫ్‌డైస్' పేరిట పర్యాటక ప్రాంతాల్లో శవంలా పడిపోతోంది. ఆమె అలా పడివున్నపుడు కొందరు వచ్చి 'శవంతో సెల్ఫీ' క్లిక్‌మనిపిస్తే.. చటుక్కున లేచి వారికి క్లాస్ పీకుతుంది. పక్కన వ్యక్తి ఎలాంటి పరిస్థితిలో ఉన్నాడో చూసి కూడా మీకీ సెల్ఫీల పిచ్చేంట్రా! అని జ్ఞాన బోధ చేస్తుంది. ఇలా ఈఫిల్ టవర్, లావ్రే మ్యూజియం, గోల్డెన్ గేట్ బ్రిడ్జి వంటి పర్యాటక ప్రాంతాల వద్ద పడిపోతే చాలామంది హడలిపోతున్నారు. ఎక్కడ పడితే అక్కడ పడిపోవడం వల్ల బట్టలు



పాడైపోతున్నాయి. అప్పుడప్పుడూ స్వల్ప అనారోగ్యం కలుగుతోంది. పబ్లిక్ న్యూసెన్స్ కింద ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నోట్రె డామ్ కేథెడ్రెల్‌లో ఇలా ఫోజిచ్చినందుకు బయటకు తోసేశారు. మారథాన్ పోటీలపుడు ఓసారి ఆమెను జనం తొక్కేశారు కూడా. ఎంత తనది వింత చేష్టలా ఉన్నా కూడా మిగతా సెల్ఫీ పిచ్చోళ్ల కన్నా బెటరనే అనుకుంటోంది. వర్చువల్ రియాల్టీలో పడిపోయిన సంస్కృతిలో తను శవంలా పడిపోయినా ఫర్లేదు అంటోంది. ఓ పిచ్చిని తగ్గించబోయి ఈమెకు మరో పిచ్చి తలకెక్కినట్టుంది. రేప్పొద్దున నిజంగా పోయినా ఫోజిస్తుందని అనుకుంటారేమో.

అంకెల్లో బతుకు

రోమన్ ఒపాల్కా తన జీవితంలో ఎక్కువ భాగం అంకెలు వేస్తూనే బతికాడు. అలా 56,07,249 అంకెల్ని రాసి చనిపోయాడు. పోలెండ్‌కు చెందిన చిత్ర కళాకారుడు రోమన్ 1965లో తన భార్య కోసం వార్సాలోని కేఫ్ బ్రిస్టల్‌లో ఎదురుచూస్తున్నాడు. ఆమె రాక ఆలస్యం కావడంతో ఆలోచనలో పడ్డాడు. అలా కాలం, జీవితం, అంకెల మధ్య ఏదో సంబంధం ఉందని ఆయనకు అనిపించింది. అంతే తనో కొత్త ప్రాజెక్ట్ మొదలెట్టాడు. అదే 'వన్ టూ ఇన్ఫినిటీ'. అంటే '1' అంకె నుంచి తను బతికుండగా వీలైనన్ని రాసుకుంటూ పోవడం. తన ఎత్తు, స్టుడియో తలుపు వెడల్పు ఉన్న ఓ నల్లని కేన్వాస్‌పై రోజుకు 400 చొప్పున సంఖ్యల్ని ఆయన పెయింట్ చేయడం అలవాటు చేసుకున్నాడు. ఏడాది మారితే ఒక శాతం తెలుపులోకి కేన్వాస్‌ల్ని మార్చాడు. ఎందుకంటే తెలుపు వయస్సు పెరగడానికి సంకేతం. ముందుకు పోతున్న సంఖ్యలు దొర్లిపోతున్న కాలానికి నిదర్శనం. మరో ప్రత్యేకత ఏమిటంటే రోమన్ తన సెల్ఫ్ పొర్ట్రెయిట్‌ను ప్రతి ఏటా తెలుపుదనం పెంచుతూ వేసేవాడు. అలా క్రమక్రమంగా ఆయన ముఖం కనుమరుగు అయ్యింది. అది ఈ ప్రపంచంలో తన అస్తిత్వం ఏంటనే దానికి



సూచిక. చివరి మూడేళ్లలో ఆయన పూర్తిగా తెలుపు కేన్వాస్‌పై తెల్లని సంఖ్యల్ని పెయింట్ చేశాడు. 46 ఏళ్లపాటు అలా చేయడంతో అదే అతిపెద్ద సంఖ్యా కళాఖండమైపోయింది. నిజానికి తను ఏడు ఏళ్ల (77,77,777) సంఖ్య వస్తే తన ప్రాజెక్ట్ పూర్తయినట్టు అనుకున్నాడు. కానీ ముందుగానే 2011 ఆగస్ట్‌లో చనిపోయాడు. ఆయన ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. అర్ధాంతరంగా వెళ్లిపోవడం అంటే ఇదేనేమో. జీవన్మరణాలకు కొత్త రూపంలో అర్థం వెతుక్కోవడం కూడా ఇదేనేమో.

వింత లోకం

గద్దల గ్యాంగ్‌లు

పాతబస్తీల్లో పావురాలు... గ్రామసీమల్లో కాకులు... మనకు కామనే. కానీ గద్దలు రెక్కలల్లార్చడం రేర్ సీనే. అమెరికా జాతీయ పక్షి అయినా కూడా అక్కడా అరుదుగా కనిపిస్తుంది. కానీ ఓ చోట మాత్రం కాకుల్లా వాలిపోవడం... పావురాలులా తచ్చట్లాడుతున్న దృశ్యాన్ని చూస్తే భలే వింతగా అనిపిస్తుంది. అలాస్కాలోని ఉనలాస్కా ప్రాంతంలో ఇలా గద్దలు వందల సంఖ్యలో కనిపిస్తాయి. మనుషుల్లో మెసులుతాయి. అక్కడ మొత్తం 600 వరకు గద్దలు ఊళ్లో స్వేచ్ఛగా తిరుగుతుంటాయి. ఆ ప్రాంత మనుషుల జనాభా కేవలం 4,700. అంటే ప్రతి ఎనిమిది మందికి ఒక గద్ద ఉంటుందంటే గొప్ప విషయమే కదా. అవైతే మన మధ్య స్వేచ్ఛగా తిరుగుతాయి కానీ మనల్ని మాత్రం వాటి దగ్గరకు రానీయవు.

మూకుమ్మడిగా దాడి చేసి వార్నింగ్‌లిస్తాయి. జాతీయ పక్షి కావడంతో సదరు ఊరువారూ కిమ్మనక్కుండా ఉండాల్సిందే. అలాస్కా ప్రాంతంలో ఎత్తైన చెట్లు లేకపోవడం, చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఇళ్లల్లోనే



పాగా వేసేస్తాయి. జూన్ వచ్చిందంటే వాటి తర్వాతి తరాల పనిలో పడతాయి కాబట్టి వేసవిలో కనీసం పది మెడికల్ కేసులు మనుషులవి ఉంటాయి. గద్దల గ్యాంగ్‌లు అంతగా గాయపరుస్తాయట. ఎందుకన్నా మంచిదని అధికారులు వాటి గూళ్ల దగ్గర జాగ్రత్తగా హెచ్చరిక బోర్డులని పెడతారు. చివరగా మీ సందేహం దగ్గరకు వద్దాం. అంత చలి ప్రాంతంలో అన్ని ఎందుకున్నాయనేగా! ఆ ఊరికి దగ్గరలోనే డచ్ హార్బర్ ఉంది. చేపల వేటకు అది కేంద్రం. అలాగే ఓ ల్యాండ్‌ఫిల్ కూడా ఉంది. కడుపు నిండా తిండి దొరుకుతుంటే ఇంకెక్కడికి పోతాయి.

తెలుసా

ప్రాణి పవర్

- ఏనుగులు 300 కిలోల బరువైన వస్తువులను కేవలం తన తొండం ద్వారా ఎత్తగలవు.
- ఈగలు ఎగిరిన ప్రతిసారీ తమ శరీర పొడవు కంటే 200 రెట్లు ఎక్కువ పొడవున ఎగరగలవు.
- గెకో బల్లులు తమ పాదాల అడుగు భాగంలో చిన్న పాటి వెంట్రుకల్లో వుండే ఎలెక్ట్రో స్టాటిక్ శక్తి ద్వారా ఇంటి కిటికీలపై నడవగలవు.
- సాల్మాండర్ జంతువు కోల్పోయిన తన అవయవాలన్నిటినీ తిరిగి పెంచుకోగలదు.



- ములస్కా జాతికి చెందిన ఛిటోన్స్ ఒక నిర్దిష్టమైన ముఖాన్ని కలిగి ఉండవు, కానీ వీటికి అయస్కాంతంలాంటి దంతాలుంటాయి.
- హెయిరీ ఫ్రాగ్స్ కాలి భాగాల్లో పంజాలు చేయటానికి తమ ఎముకలను వాటి కాలి గుండా బయటకు తెస్తాయి.

- అత్యంత విషపూరితమైన పిట్ వైపర్ పాములు పరారుణ దృష్టి ద్వారా చూడగలవు.
- సాల్మోన్ సొరచేపలు భూమి అయస్కాంత క్షేత్రాలని పసిగట్టగలవు. సముద్రాల్లో వేల మైళ్ళ ప్రయాణించినా ఆ గ్రహణ శక్తి ద్వారానే తిరిగి అవుండే ప్రాంతాలకి చేరుకుంటాయి.
- తేనెటీగలు పువ్వుల విద్యుత్‌క్షేత్రాన్ని పసిగట్టగలవు. పుప్పొడి రేణువులని సేకరించడంలో ఈ ప్రత్యేక లక్షణమే కీలకం.

- స్విఫ్ట్ పక్షులు ఎలాంటి విశ్రాంతి లేకుండా 200 రోజులు ఎగరగలవు.
- ఎలక్ట్రిక్ ఈల్ చేపలు 600 వోల్ట్‌ల విద్యుత్ షాక్‌లని ఇవ్వగలవు.
- హార్న్డ్ బల్లులు తమ కంటి నుండి రక్తాన్ని బైటికి వెదజల్లుతాయి.
- అడవుల్లో జంతువులు చేసే శబ్దాలనేకాదు కెమెరా షట్టర్ శబ్దాలు, కార్ అలారమ్‌లని కూడా అనుకరించగల పక్షి లయర్ బర్డ్.



- యూరప్‌లోని ఆల్ప్స్ కొండల్లో వుండే మేకలు ఏటవాలుగా వుండే కొండలపై నడవగలవు.
- డ్రాగన్ మిల్లీపెడెస్ వేటలో శత్రువుల బారి నుండి తప్పించుకునేందుకు సైనైడ్‌ని విరజిమ్ముతుంది.
- సముద్రాల్లో ఎక్కువగా కనిపించే సీ కుకుంబర్ వాటిపై వుండే రంధ్రాల ద్వారా శరీరాన్ని బైటికి నెట్టివేస్తూ పూర్తిగా శరీరాకృతిని మార్చేసుకోగలవు.

- సముద్ర జలచరం మ్యాంటిస్ ష్రింఫ్ గంటకు 80 కి.మీ. వేగంతో వాటి చేతిని కదిలిస్తాయి. ఇది 0.22 శక్తిగల బులెట్ వేగానికి సమానం. ఇవి అతినీలలోహిత కాంతులతోపాటు అన్ని రంగులనీ చూడగలవు.
- ఇప్పటి వేగంగా పరిగెత్తగల జంతువు ఛీతా అని మాత్రమే చాలామందికి తెలుసు. అయితే అంతకంటే వేగవంతమైన పక్షి పెరిగ్రెన్ ఫాల్కన్. ఇవి గంటకి 240 మైళ్ళ వేగంతో ఎగురుతాయి.
- టార్డిగ్రేడ్‌లు చాలా ప్రత్యేకం. ఇవి సముద్రాల్లోని అట్టడుగు భాగానికి చేరుకుని ఏళ్ళ తరబడి నివసించగలవు. అంతరిక్షంలోను మనగలవు.
- నీటిపై వాలే పురుగులని తినేయడం కాస్త కష్టమే అయినా ఆర్చర్ చేపకి మాత్రం ఇది చాలా తేలిక. నీటి బుడగలని ఉపరితలంపై వాలిన కీటకాలపై విసిరి తేలికగా వాటిని తినేస్తుంటాయి.

సినిమా అనేసరికి అగ్రనటీనటులూ, డిమాండ్‌వున్న టెక్నీషియన్స్ కలయిక మాత్రమే కాదు అంతకు మించి ఏదో కావాలి. అది ప్రేక్షకుడికి కనెక్ట్ అవ్వాలి. కలకాలం గుర్తుండిపోవాలి. సినిమాని పండించాలంటే దాని వెనుక ఎంత కృషి కావాలో ఒక సినిమా విజయవంతమై కలకాలం గుర్తుండిపోవాలంటే.. అంతే ఎక్కువ కృషి ఆ చిత్ర యూనిట్‌కి వుంటుంది. అటువంటి నిత్యకృషీవలుడు దుక్కిపాటి మధుసూదనరావు! అన్నపూర్ణా సంస్థకి వెన్నెముక. ఏది మంచి కథ? ఎలా చెబితే ప్రేక్షకులకు నచ్చుతుంది? అన్న విషయం మధుసూదనరావుగారికి తెలిసినట్లుగా మరొకరికి తెలీదు అంటే అతిశయోక్తి కాదేమో! ఎందుకంటే అంతగా పరితపించేవారాయన. అలా తపించి నిర్మించిన చిత్రమే ఇద్దరు మిత్రులు...

తారుమారు జీవితాలు

అన్నపూర్ణా బ్యానరులో ఒక మంచి సినిమా నిర్మించాలి. ఆ సంకల్పం రాగానే అన్వేషణ మొదలయ్యింది. ఎప్పుడైనా... అవసరమే అన్వేషణకి మూలమవుతుంది. బెంగాలీ కథ 'తారుమారు' చదవడం జరిగింది. రచయిత ఇంకెవరు? శరత్‌చంద్ర చటర్జీ. ఆయన కథలు తెలుగువారికి బాగా కనెక్ట్ అయ్యాయి. తారుమారు బావుంది. నాగేశ్వరరావు డ్యూయెల్ రోల్ చేస్తే బావుంటుంది. ప్రేక్షకులు ద్విపాత్రాభినయం కొత్తగా ఫీలవుతారు. అక్కినేని నటజీవితంలోనే 'ఇద్దరుమిత్రులు' ఓ వైవిధ్యమైన చిత్రంగా నిలిచిపోతుంది. అనుకున్నదే తడవుగా కథ మీద కూర్చోవడం జరిగింది. ఆదుర్తి సుబ్బారావు, విశ్వనాథ్, కృష్ణ, ఆత్రేయ ప్రముఖులు కూర్చొని ఒక అందమైన ఫ్యామిలీ డ్రామా తయారు చేశారు. దీనికి ఎంటర్‌టైన్‌మెంట్ అద్దారు. అయితే దుక్కిపాటి మరో కోణంలో కూడా ఆలోచించారు. కథ వినడానికి బాగానే వుంది. తారుమారు పాత్రల్ని సరిగ్గా అర్థం చేసుకోలేకపోతే? అన్న అనుమానం వచ్చింది. సినిమా అనుకున్న బడ్జెట్‌లో గొప్పగా తీయాలి. కాస్ట్ పెరగకుండా అందుబాటులోవున్న ఆర్టిస్టుల్నే పెట్టుకోవాలి. ఈ సినిమాలో పాటలన్నీ జనం నాల్కల మీద నానాలి. సంగీతం హిట్ అయితే సగం సినిమా హిట్ అయినట్లే.. ఇది దుక్కిపాటివారి ఫార్ములా.

కథ కొత్తగా వుంది. పాటలు బాగా రావాలి. షూటింగ్ మొత్తం స్టూడియోలోనే జరగాలి. ఇలా ఒక స్కెచ్ వేసుకొని ఒకే రూపంతోవున్న ఇద్దరు విభిన్న మనస్తత్వాలుగలిగిన వ్యక్తుల్ని మిత్రులుగా మలచి ఈ చిత్రానికి 'ఇద్దరు మిత్రులు' నామకరణం చేశారు. అలా 1961లో నిర్మించిన ఈ సినిమా ఇప్పటికీ నిత్య నూతనంగా వుంటుంది!

పాటల పూదోట

దుక్కిపాటివారికి మెలోడి అంటే చాలా ఇష్టం.. పాట వింటుంటే తీయని అనుభూతికి లోనవ్వాలి. వింటున్న కొద్దీ వినాలనిపించేలా వుండాలి. ఎంతకాలం విన్నా.. ఆ పాటలోని తీయదనం పెరగాలి గాని తరక్కూడదు. ఈ విషయం సాలూరి రాజేశ్వరరావుగారికి వేరే చెప్పాలా? అన్నీ విని, ఇదేదో తమాషాగా వుందే.. సిచ్యువేషన్స్ బావున్నాయి గనుక పాటలూ భావుంటాయి. భారం నామీద వెయ్యండి. ఇది నా జీవితంలో బెస్ట్ ఆల్బమ్ అవుతుంది అంటూ భరోసా ఇచ్చారు. "నవ్వాలి..నవ్వాలి.. నీ నవ్వులు నాకే ఇవ్వాలి" డబ్బున్న అజయ్‌బాబు మీద చిత్రీకరించిన పాట.. రెండవది 'శ్రీరామ నీ నామమెంతో రుచిరా.. పేద విజయ్‌బాబు తండ్రి రమణారెడ్డి మీద రామాలయంలో చిత్రీకరించిన పాట. అజయ్-విజయ్‌లు ఇద్దరుమిత్రులు.. ఈ రెండు పాత్రలకూ అక్కినేని జీవం పోశాడు. 'పాడవేల రాధికా-ప్రణయసుధ గీతిక' ఇ.వి.సరోజ, శారద, అక్కినేనిల మీద చిత్రీకరించిన పాట.. సుశీల ఘంటసాల ప్రాణం పోశారు. ఈ పాటని శ్రీశ్రీ రాశారంటే నమ్మశక్యం కాదు. ఇందులో మరో పాపులర్ సాంగ్ "హలో హలో ఓ అమ్మాయి. పాతరోజులు మారాయి - ఆడపిల్ల అలిగినచో వేడుకొనడు అబ్బాయి" ఆరుద్ర రాసిన పాట. యూత్ నాల్కల మీద నానింది. ఈ పాట ఘంటసాల సుశీలమ్మ పాడిందే. మరో మెలోడి 'ఒహో..ఒహో నిన్నే కోరగ.. కుహూ..కుహూ.. అనీ పాడగ' రాజసులోచన, అక్కినేని మీద చిత్రీకరించిన పాట. ఆ రోజుల్లో సూపర్‌హిట్! హలో 'హలో ఓ అమ్మాయి' పాటను అక్కినేని, ఇ.వి.సరోజల మీద చిత్రీకరించారు. ఇవిగాక 'ఖుషీ..ఖుషీగా నవ్వుతూ-చలాకి మాటలు రువ్వుతూ..హుషారు గొలిపేవెందుకే నిషా కనులదానా....' దాశరథి రాసిన పాట. ఈ 'ముసిముసినవ్వులు-విరిసినపువ్వులు' గుసగుసలాడినవి ఏమిటో. ఆరుద్ర రాసిన పాట. అక్కినేని-రాజసులోచన, అక్కినేని-ఇ.వి.సరోజల మీద చిత్రీకరించారు. కొసరాజు గీతం. పద్మనాభం-శారదల మీద చిత్రీకరించారు. అన్నపూర్ణా బ్యానరులో ఆనవాయితీగా వస్తున్న థీమ్‌సాంగ్ 'ఓహో ఫ్యాషన్ల సీతాకోకచిలుకా-వున్నమాటంటేనే ఇంత ఉలుకా' పాటని సరోజ మీద చిత్రీకరించారు. ఇందులో తొమ్మిది పాటలున్నాయి. వీటిని పాడటంలోగాని, చిత్రీకరణలోగాని, నటీనటుల నటనలోగాని.. ఎక్కడా ఒక్క శాతం లోపం కనిపించదు. అదే అన్నపూర్ణా బ్యానర్‌లో వున్న విశేషం! అదే ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వ ప్రతిభలోవున్న గొప్పదనం. ఈ పాటల ప్రెజెంటేషన్‌లో ఎవరికి ఎన్నిమార్కులు వెయ్యాలని ఆలోచిస్తే అందరికీ నూటికి నూరు మార్కులు వేయాలనిపిస్తుంది.

కథ, కథనం

ఒకే రూపంలోవున్న ఇద్దరు వ్యక్తులు.. అనుకోని పరిస్థితుల్లో తారుమారు అయితే! ఆ ఆలోచనలో నుంచి పుట్టుకొచ్చిన కథే ఇది. అజయ్‌బాబు (ఎ.ఎన్.ఆర్) సంపన్నుడు. మేనత్త జి.వరలక్ష్మి పెంపకంలో పెరుగుతాడు. జమీందారీ వ్యవహారాలు చూసుకొనే దివాన్ గుమ్మడి స్వార్థపరుడు. ఒక్కగానొక్క కూతురు

రాజసులోచన. ఎప్పటికైనా అజయ్‌బాబుని అల్లుడ్ని చేసుకొని జమీందారీని కైవసం చేసుకోవాలనుకున్న దురాశాపరుడు. ఇదిలావుంటే.. విజయ్-పేదవాడు(అక్కినేని మరోపాత్ర). తండ్రి పాత్ర రమణారెడ్డి చేశాడు. చెల్లెలు శారద. కటిక దరిద్రం అనుభవిస్తూవుంటారు. రమణారెడ్డి వియ్యంకుడు రేలంగి, అతని భార్య సూర్యాకాంతం, కొడుకు పద్మనాభం. పెళ్ళి సమయంలో ఇస్తామన్న కట్నం ఇవ్వలేదని శారదను రమణారెడ్డి ఇంట్లోనే వదిలేస్తారు. విజయ్‌బాబుకి అన్నీ కష్టాలే.. ఒకరోజు విజయ్‌ని అజయ్ కారు డాష్ కొడుతుంది. పేద విజయ్, సంపన్నుడైన అజయ్ ఇద్దరూ ఒకే రూపంలో వుండటం చూసుకొని ఆశ్చర్యపోతారు. పేదరికం దుర్భరం అని విజయ్ అంటే, జమీందారీని చక్కదిద్దడం కూడా దుర్భరమేనని అజయ్ అంటాడు. ఇద్దరూ వీరి వీరి పొజిషన్లు మార్చుకొని ఒక సంవత్సరం పాటు సమస్యల్ని చక్కదిద్దాలని ఒప్పందం చేసుకుంటారు.

ఈ సంవత్సరకాలంలో జరిగిన కథే-'ఇద్దరు మిత్రులు' చిత్రం. అజయ్, విజయ్‌గా మారతాడు. తారుమారవుతారు. అజయ్‌గా మారిన విజయ్ ప్రేమలో రాజసులోచన పడుతుంది. విజయ్‌గా మారిన అజయ్‌తో తనతోబాటు గ్యారేజ్‌లో పనిచేస్తున్న దోస్త్ చెల్లి ఇ.వి.సరోజ ప్రేమలో పడుతుంది. దొంగచాటుగా పద్మనాభం భార్య శారదని కలుసుకుంటాడు. శారదని అత్తారింటివారు కోరిన కట్నకానుకలిచ్చి విజయ్ పంపిస్తాడు. తను బ్యాంక్ అకౌంట్‌లోంచి డబ్బు దొంగతనంగా తీస్తాడు. ఆ కేసు విజయ్ స్థానంలో వున్న అజయ్ మీద పడుతుంది. జమీందారీలో వున్న దివాన్‌కి నిజా నిజాలు తెలుస్తాయి. అజయ్ స్థానంలో వున్న విజయ్ తెలివిగా నాటకమాడి దివాన్ గుట్టు రట్టు చేస్తాడు. అలాగే రేలంగి బుర్రమీసాలు తీసి, తన అహంకారం మాసిపోయిందని రమణారెడ్డితో శృతిగలుపుతాడు. ఇదీ కథ! నవరసభరితమైన కథ!

జీవం పోశారు

అంతవరకూ డాన్స్ కంపోజర్‌గా వున్న ఇ.వి.సరోజ ఈ చిత్రంలో అక్కినేని సరసన చాలా చలాకీగా నటించింది. ఆ రోజుల్లో వీరి జంటని ప్రేక్షకులు చాలా ఇష్టపడ్డారు. ఇ.వి సరోజ మీదనే ఒక థీమ్ సాంగ్ 'ఓహో ఫ్యాషన్ల సీతాకోకచిలుక' పాట చిత్రీకరించారు. ఇ.వి సరోజ నాట్యం ప్రేక్షకులకి బాగా నచ్చింది. రమణారెడ్డి అతని కూతురుగా శారద, పేదరికాన్ని, మంచితనాన్ని, చలాకీతనాన్ని బాగా పండించారు. రమణారెడ్డి వియ్యండిగా రేలంగి, సూర్యాకాంతం, పద్మనాభం ముగ్గురూ ఆ పాత్రల్లో ఒదిగిపోయారు. ముఖ్యంగా పద్మనాభం, సూర్యాకాంతం కూడబలుక్కొని 'డ్రామా' ఆడటం. అది రేలంగి కనిపెట్టడం చాలా ఆకట్టుకుంది. ముఖ్యంగా రేలంగి, రమణారెడ్డి ఛలోక్తులు కడుపుబ్బా నవ్విస్తాయి. హాస్యం సున్నితంగా చక్కిలిగింతలు పెట్టేలావుంది. ఎప్పుడు తలపుకి వచ్చినా పగలబడి నవ్వుకుంటాం. ఇక అజయ్ కుటుంబం అక్కినేని, గుమ్మడి, రాజసులోచన, జి.వరలక్ష్మిలు జీవం పోశారు. అజయ్ ఇంట్లో పనివాడిగా ప్రఖ్యాత రంగస్థల నటుడు కె.వెంకటేశ్వరరావు నటించాడు. ఇక అక్కినేని విషయానికొస్తే, అతని నటవిశ్వరూపం కనిపిస్తుంది. రెండు వైవిధ్యమైన పాత్రలు పోషించారని చెప్పడం కంటే జీవం పోశారనడం న్యాయం! ద్విపాత్రాభినయం చాలా ఇంటిలిజెంట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో.. మొట్టమొదటిసారిగా తెలుగు ప్రేక్షకులకు మరపురాని చిత్రాన్ని అందించాడు.

సెల్వరాజ్ అద్భుతసృష్టి

ఇద్దరుమిత్రులు చిత్రంలో సంగీత సాహిత్యాలు ఎంత బావున్నాయో..అంతకు మించి ఫోటోగ్రఫీ వుందని చెప్పకతప్పదు. అజయ్-విజయ్‌ల మీద స్పష్టమైన తేడా చూపించాడు. గెటప్ విషయంలో అజయ్-విజయ్‌ల మధ్య యాక్షన్-రియాక్షన్‌ల విషయంలో బాగా రిజిష్టరయ్యేలా సన్నివేశాల్ని ఎస్టాబ్లిష్ చేశాడు సెల్వరాజ్. 'ఇద్దరుమిత్రులు' చిత్రం గురించి మధుసూదనరావుగారు మాట్లాడుతూ ఈ సినిమా టీమ్ అంతా బాగా చేశారు. ముఖ్యంగా మా ఆలోచనలకు ప్రాణప్రతిష్ఠ చేసింది సెల్వరాజ్! సెల్వరాజ్‌కి అన్నపూర్ణా సంస్థ రుణపడివుంటుంది అన్నాడు. తను చెప్పినట్లుగానే సెల్వరాజ్ లేకుండా సినిమాలు చేసేవాడు కాదు. అక్కినేని బయటి చిత్రాల్లో చేస్తున్నప్పటికీ ముందుగా సెల్వరాజ్ పేరునే ప్రతిపాదించేవాడు. చివరికి ఎనిమిది జాతీయ అవార్డులు గెలుచుకున్న 'మేఘసందేశం' చిత్రం కూడా సెల్వరాజ్ చేసిందే! అలా అక్కినేని సెల్వరాజ్ ఫ్యాన్.



ఎ.ఎన్.ఆర్-దుక్కిపాటిలతో పోట్లాడిన సావిత్రి!

ఇద్దరుమిత్రుల్లాంటి ప్రతిష్టాత్మక ద్విపాత్రాభినయ చిత్రం చేస్తున్నపుడు సావిత్రి వేషం వుండి తీరాలని గుర్తుకి రాలేదా? అని అక్కినేనిని నిలదీసింది సావిత్రి. దానికి అక్కినేని, "మధుసూదనరావుగారి దగ్గర మనమెంతవరకు మాట్లాడగలమో తెలిసిందే కదా సావిత్రి.... వెళ్లి ఆయన్నే అడుగు!" అంటూ తప్పుకున్నారు. అయినా సావిత్రి వదల్లేదు. మధుసూదనరావు దగ్గరికి వెళ్ళి "నాన్నగారూ! నాకు వేషం లేకుండా సినిమా ఎందుకు చేశారు? అని అడిగింది. దానికి ఆయన తాపీగా చిరునవ్వు నవ్వుతూ ఇద్దరుమిత్రులు సినిమా లోబడ్జెట్‌లో తీయాలనుకున్నామమ్మా, అందుకే చిన్నవాళ్ళతో తీశాం. ఇప్పుడు సినిమా హిట్ అయ్యింది. అది వేరే విషయం ఫ్లాపయ్యుంటే ఈ నష్టాన్ని ఎవరు భరిస్తారు? అని సూటిగా అడిగారు మధుసూధనరావు "నేను భరిస్తాను నాన్నగారు! అంది చనువుతో.. "సర్లే.. ఇలా భరించుకుంటూ పోతే.. మనల్ని మరొకరు భరించవలసి వుంటుంది. ఇది మన సంస్థ. ఈ సినిమా విజయం మనందరిదీ.. మనం ఎంజాయ్ చెయ్యాలిగాని కొట్లాడుకోగూడదు!" అంటూ సావిత్రిని సమాధానపరిచాడు.

- ఇమంది రామారావు

9010133844

పోతూ పోతూ...

లెక్కలు వేసుకుని
జీవించాలి!
ఎంత దయలేనిదీ
జీవితం!?
ఈ జన్మ
ఒక మరణాన్ని
దానం చేసింది
గడియారంలో లోలకంలా
ఆగడానికి వీల్లేదు
ఒక చారిత్రక ఆనవాలులా
వాస్తవాధీన రేఖ మీద
అలా...అలా...
సాగుతూనే...
మనది కానిదీ
మనదై నడిపిస్తది
మురిపిస్తది
కళ్లున్నా వాటితో పనిలేదు
రెక్కలున్నా వాటితో పనిలేదు
బుద్ధి వున్నా దానికీ పనిలేదు
ఒకానొక దూది పింజ ఏదో...
వానల్ని గాల్లో ఎగరేస్తది!
నవ్వుల వెనుక
పొంచివున్న దిగులు
చిరునామా ఎరుక రాదు
ఒక విషాదపు గాలి
మెలమెల్లగా ఆవరించడం
అర్థం గాదు
ఆవరించే వేవీ
శాశ్వతంగావు
ఆవహించే వేవీ
నీవి కానేకావు
ఒక వేగం నిన్ను
ఒక వేషం నిన్ను
వడపోస్తుంది
ఒక దాహం నిన్ను కాటేస్తుంది
ఒక లోహం నిన్ను
ఈ లోకానికి
ఆఖరి చిత్రాన్ని చేస్తుంది
నువ్వు నువ్వు కాకుండా
పోయాక ఏమిటి జీవితం?
ఎందుకో జీవితం
అయినా....రాస్తున్నా
పోవాలిగా....
పోతూ పోతూ....
రావాలిగా...

- శిఖా ఆకాష్
7095874172

ఏటొడ్డున

నువ్వూనేనూ
ఇసుక తిన్నెలపై
ఆడిన దోబూచులాటలు
ఒకరివెంట ఒకరం పరిగెత్తుతూ
అలుపెరగక
ఒకరి చేతికి ఒకరు దొరకగానే
గుండెల్లో గువ్వలా ఒదిగిపోయిన
క్షణాలు మళ్ళీ మళ్ళీ రావేమో
ఇసుకలో పిచ్చుకగూళ్ళు
కట్టుకుంటూ
మన బొమ్మరిళ్ళని
మురిసిపోయినం
ఇసుకలో పుల్లలాట
స్పర్శతో పులకరింత
ఏరెండిపోతుంది
ఇసుకేమో మాఫియా చేతుల్లో
చెరబడపడుతుండే
ఏరు చిరునామా
ఇసుక గుంతల మాటున
గల్లంతాయే
బొమ్మరిల్లు ఆనవాలు లేనేలేవు
ఏటిగాలేమో
ఎండమావాయే
మనమేమో నగరంలో
నవీకరణ మోజులో
గతస్మృతుల యాదిలో
భావిని ఊహలపల్లకీలో బందీ చేస్తూ
వర్తమాన సౌందర్యాన్ని
ఆస్వాదించలేకపోతున్నాం

- గిరిప్రసాద్ చెలమల్లు
9493388201

కవిత్వం

కథ

ఓట్ర ప్రకాష్ రావు
09787446026



చదువుల పోటీలో

సుధామాయి మురళీ భార్యా భర్తలు. కొడుకు కోడలు ఉద్యోగరీత్యా ముంబయ్‌లో ఉండటం వల్ల మనవరాలు శ్రీనిక వీరి దగ్గరే ఉంటోంది.

ఓరోజు ట్యూషన్‌కు వెళ్ళిన శ్రీనిక రాగానే ఆకలి అంటుంది అనుకుంటూ టిఫిన్ సిద్ధం చెయ్యసాగింది సుధామాయి.

భర్త మురళీ మెల్లగా నడచుకొంటూ వచ్చి సుధామాయిని గట్టిగా కౌగిలించుకున్నాడు.

"మరో మూడు నెలల్లో రిటైర్ కాబోతున్నారు. ఈ వయసులో ఏమిటి" చిరునవ్వుతో తన్మయత్వంతో కనులు మూసుకొని అంది.

"ఆఫీసు పని మీద వెళ్లి పది రోజుల తరువాత ఇప్పుడు ఇంటికి వచ్చాను" అంటూ మరింత గట్టిగా కౌగిలి బిగించాడు.

'దప్'మన్న శబ్దానికి ఉలిక్కిపడి కనులు తెరచింది. అప్పుడే వచ్చిన శ్రీనిక చేతిలోంచి జారిపడ్డ పుస్తకాల సంచి చూసి మరుక్షణమే భర్త కౌగిలి నుండి వీడి దూరంగా జరిగింది.

శ్రీనిక తలవంచుకునే "తప్పు.. బ్యాడ్... అగ్లీ..." తనలో తానే గొణుక్కొంటున్నట్టుగా అంటూ గదిలోనికి వెళ్ళింది.

భార్యా భర్తలిద్దరూ ఒకరినొకరు ఏమీ అర్థం కానట్టు చూసుకున్నారు. సుధామాయి కింద పడ్డ పుస్తకాల సంచి తీసుకొని గదిలోనికి వెళ్ళింది. అప్పటికే పరుపు మీద ముడుచుకొని పడుకొని వున్న శ్రీనికను చూసింది.

పుస్తకాల సంచి అక్కడే వుంచి గది బయటకు వచ్చి "శ్రీనిక మొదటిసారి మనల్ని అలా చూడటం..." బాధగా అంది సుధామాయి.

"ప్చ్.. ఇంత చిన్న విషయానికి శ్రీనిక ఇంతగా ఇబ్బంది పడిందే.. ప్చ్.. నాకేమి అర్థం కావడంలేదు." అన్నాడు మురళి.

భర్త టిఫిన్ చేసుకుని ఆఫీసుకెళ్ళిన తరువాత శ్రీనిక దగ్గరకు వెళ్ళింది సుధామాయి. మెల్లగా శ్రీనికను లేపింది. ఆ కళ్ళలో ఏదో అలజడి, భయం ఉన్నట్లు గుర్తించింది.

"శ్రీనికా..! లేచి రామ్మా...! టిఫిన్ తిందువు."

ఎటువంటి సమాధానం చెప్పలేదు. సుధామాయి వంట గది కెళ్ళి టిఫిన్ తీసుకుని వచ్చి బలవంతంగా తినిపించసాగింది. అంతలోనే వాంతి చేసుకుంది.

ooo

ముంబైలో ఆఫీసుకెళ్ళగానే ఎప్పటిలా అత్తయ్యకు ఫోన్ చేసి శ్రీనిక గురించి అడిగింది వినయ.

"వినయా..! శ్రీనికకు ఆరోగ్యం బాగాలేదు."

"ఏమయింది అత్తయ్యా..?"

"శ్రీనిక ఎందుకో భయపడింది. ఉదయం టిఫిన్ తినిపించబోతే వాంతి చేసుకుంది. ముఖం కడిగించిన తరువాత, అలాగే పడుకోమని చెప్పాను. స్కూలు సమయం కావస్తుందని లేపబోతే శరీరం కాస్త వెచ్చగా ఉండటం వల్ల పంపలేదు."

"ఏదయినా ఫుడ్ పాయిజన్ అయివుంటుంది."

"లేదు వినయా! భయం వల్ల అనుకొంటాను. నిదురలోనూ కలవరిస్తోంది." అంది సుధామాయి బాధగా.

"శ్రీనికకు నిదురలో కలవరించే అలవాటులేదే. యేమని కలవరిస్తోంది."

"తప్పు.. బ్యాడ్... అగ్లీ...." వణుకుతున్న గొంతుతో అంది సుధామాయి.

అప్పుడే వినయ మనసులో వెంకటరమణ, భాగ్యలక్ష్మి మనసులో మెదిలారు. "అత్తయ్యా..! నేను మరి కాస్సేపట్లో ఫోన్ చేస్తాను." అంటూ ఫోన్ కట్ చేసింది.

మరికొంతసేపటికి కొడుకు దగ్గర నుండి ఫోన్ వచ్చింది.

"అమ్మా వినయ నాకు అంతా చెప్పింది. నేను ఇప్పుడే వెంకట రమణతో మాట్లాడాను. వాడు నీకూ తెలుసుగా...!"

"ఆ...! నీ పెళ్ళికి వచ్చాడు. చూస్తే గుర్తు పట్టగలను." అంది సుధామాయి.

"వాడూ, వాడి భార్య భాగ్యలక్ష్మి ఇద్దరూ సైకియాట్రిస్ట్లు. ఇంకాస్సేపట్లో వారిద్దరూ మనింటికి వస్తారు. నేను తరువాత మాట్లాడుతాను." అంటూ ఫోన్ కట్ చేశాడు.

మరికొంతసేపటికి వెంకటరమణ, భాగ్యలక్ష్మి వచ్చారు. సుధామాయి వెంకటరమణను గుర్తుపట్టి పలుకరించింది. ఇద్దరూ లోనికి వచ్చి కూర్చున్నాక "మీ అబ్బాయి ముంబై నుండి ఫోన్ చేసి శ్రీనిక గురించి చెబితే వెంటనే వచ్చాము." అన్నాడు వెంకట రమణ.

"ఇంటికి రాగానే 'తప్పు.. బ్యాడ్... అగ్లీ...' అంది. ఆ తరువాత జ్వరంలో కూడా అ మాటలతో కలవరిస్తోంది. మధ్యలో టిఫిన్ పెట్టబోతే వాంతి చేసుకుంది. ఇప్పుడు జ్వరం కాస్త ఎక్కినట్లుంది ...." కన్నీళ్ళతో చెప్పింది సుధామాయి.

"తప్పు ...బ్యాడ్...అగ్లీ...అంటూ కలవరిస్తోంది అన్నారు. అంటే శ్రీనిక ఏదో సంఘటన చూసివుంటుంది. ముందు అది తెలుసుకోవాలి." అన్నాడు వెంకట రమణ.

" శ్రీనిక ఏం చూసిందంటే... అయినా అది పెద్ద విషయంగా అనిపించటంలేదు. కానీ," ఆ తరువాత సిగ్గుతో అవమానంతో ఎలా చెప్పాలో అర్థంకాక తలవంచుకుంది సుధామాయి.

వెంకట రమణ భాగ్యలక్ష్మి వైపు చూస్తూ సైగ చేసిన తరువాత "భాగ్యా! నీవే ఈ కేసు పూర్తిగా స్టడీ చెయ్. నాకు పని వుంది." అని చెప్పిన తరువాత సుధామాయి దగ్గర సెలవు తీసుకుని వెళ్ళాడు.



"మీకు తెలిసింది చెప్పండి ఆంటీ" అంది భాగ్యలక్ష్మి.

"మా వారు డ్యూటీ మీద వెళ్ళి పది రోజుల తరువాత ఈ ఉదయమే వచ్చారు. ఆయన సరదాగా ఉంటారు. ఎవరూ లేరు కదాని సరదాగా నన్ను....." ఆ తరువాత చెప్పడానికి తడబడసాగింది.

"ఆయన మిమ్మల్ని కౌగిలించుకున్నారా..!" ఏదో మామూలు విషయం అడుగుతున్నట్టు అడిగిన భాగ్యలక్ష్మి వైపు ఆశ్చర్యంగా చూస్తూ అవునన్నట్టుగా తల ఆడించింది.

"ఆంటీ..! ఆ సమయాన మీ మనవరాలు వచ్చిన సంగతి మీరు గుర్తించలేదు కదూ! ఆంటీ..! మరో ప్రశ్న. ఆ తరువాత అంకుల్ మీ బుగ్గల మీద ముద్దుపెట్టడం.. లేక..." అంటూ భాగ్యలక్ష్మి ప్రశ్నించగానే ఒక్కసారిగా తనపై బొద్దింకలు పాకినంత కంపరం కలిగింది. ఆ క్షణంలో సైకియాట్రిస్ట్ అంటే ఎలా ఉంటారో తెలుసుకుంది.

"ఆయన కౌగలించుకోవడం తప్ప వేరే ఎటువంటి సంఘటన జరగలేదు." ఇబ్బందిగా అంది.

"మీరిలా ఇంతకు ముందు ఎప్పుడైనా శ్రీనిక ముందు..."

"లేదమ్మా.. మా ఖర్మ కాలి ఇదే మొదటిసారి అలా చూడటం..." బాధాకరమైన గొంతుతో అంది.

"మీ కోడలితో మాట్లాడాలి. ఈలోగా కాస్త చాయ్ పెట్టిస్తారా" అని చెప్పగానే "ఒక్క నిముషంలో..." అంటూ వంట గది వైపు వెళ్ళింది సుధామాయి.

టీ తీసుకొని వస్తున్న సుధామాయి వైపు చూస్తూ "ఆంటీ! వినయతో మాట్లాడాను. మీ అబ్బాయి కోడలు కలసి అలా చనువుగా వుండటం శ్రీనిక ఎన్నోసార్లు చూసిందట. ప్రస్తుత పరిస్థితికి మీరు కాదు కారణం."

"మరి.. ఎవరు...?"

"ఆంటీ మీరు శ్రీనికను నిదురలేపి నన్ను బంధువుగా పరిచయం చేసి మీరు వెళ్ళండి. కారణం తెలుసుకున్నాక నేను మిమ్మల్ని పిలుస్తాను." అంది భాగ్యలక్ష్మి.

మరి కాస్సేపటికి శ్రీనిక మనసు విప్పి మాట్లాడేలా చేసింది భాగ్యలక్ష్మి. శ్రీనిక అలా ప్రవర్తించడానికి కారణం తెలుసుకుంది. శ్రీనిక సంభాషణ అంతా తన సెల్ ఫోన్లో రికార్డ్ చేసింది.

వంట గదిలో భాగ్యలక్ష్మి పిలుపు కోసం క్షణమొక యుగంలా గడుపుతూ ఎదురుచూడసాగింది సుధామాయి.

"ఆంటీ..!" అన్న భాగ్యలక్ష్మి పిలుపు వినగానే ఏం చెబుతుందోనన్న భయంతో, అదురుతున్న గుండెతో వేగంగా వెళ్ళింది. ఏదీ అడగకూడదు అన్నట్టుగా సైగ చేసింది భాగ్యలక్ష్మి.

"శ్రీనిక ఇప్పుడు ఓ.కే. ఆంటీ! నాకూ శ్రీనికకు ఆకలిగా వుంది తినడానికి ఏదైనా....."

శ్రీనిక కళ్ళలో ప్రశాంతత చూసి తృప్తి పడుతూ "చిటికలో వస్తానమ్మా" అంటూ సంతోషంతో వంట గది వైపు వెళ్ళింది.

OOO

కాలింగ్ బెల్ శబ్దంతో పాటు "సుధామాయీ" అన్న మురళి గొంతు విని "మా ఆయన వచ్చారు.." అంటూ లేవబోతుంటే "ఆంటీ మీరు శ్రీనికకు టిఫిన్ తినిపిస్తున్నారు. నేను వెళ్ళి తలుపులు తీస్తాను." అని చెప్పి భాగ్యలక్ష్మి వెళ్ళి తలుపులు తీసింది.

"సుధామాయి ఎక్కడ ...."

"ఆంటీ లోపల ఉన్నారు. ఆంటీకి ఏ విషయము చెప్పలేదు." అంది మెల్లగా.

"వెంకటరమణ అన్ని విషయాలు విపులంగా చెప్పాడు. మేము చాలా

అదృష్టవంతులం. మా శ్రీనిక ప్రమాదపు చివరి అంచుల వరకు వెళ్లి చివరి క్షణంలో తప్పించుకుంది."

"అంకుల్, నేను మావారు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆ కిరాతకులను పోలీసులకు అప్పగించిన తరువాత మీకు చెబుతాను. అంతవరకూ మీరు వీరికి తోడుగా ఉండండి. పరిచయం లేని వారు వస్తే తలుపులు తెరవకండి" అంది భాగ్యలక్ష్మి.

OOO

"సుధామాయి! మన కొడుకు కోడలును తీసుకురావడానికి నేను శ్రీనిక కాల్ ట్యాక్సీలో విమానాశ్రయానికి వెళ్తాము. నీవు స్కూల్‌లో జరిగే పేరెంట్స్ మీటింగ్‌కు వెళ్ళాలి." అని చెప్పాడు మురళి.

"తప్పకుండా వెళ్ళాలా..."

"ఇంతకు ముందే చెప్పానుగా. పిల్లల తల్లితండ్రులు లేదా సంరక్షకులు తప్పకుండా వెళ్ళాలంట. ఆ మీటింగ్‌లో మన వూరి ఎస్.పి. మాట్లాడుతారంట. ఒకవేళ ఎవరూ పేరెంట్స్ మీటింగ్‌కు హాజరు కాకుంటే, పోలీస్ స్టేషన్ కు వెళ్లి వారితో కలిసి వారి దగ్గర అనుమతి పత్రం తీసుకుని వస్తేనే స్కూల్లో అనుమతిస్తారట." అన్నాడు మురళి.

మురళి, శ్రీనికలు వెళ్తున్న ట్యాక్సీలో వెళ్లి స్కూల్ దగ్గర దిగింది సుధామాయి.

పేరెంట్స్ మీటింగ్‌కు వచ్చిన వారి దగ్గర ఒక దరఖాస్తు ఫారం ఇచ్చి పూర్తి చేయించుకున్నారు.

సభ ప్రారంభమైంది. ప్రార్థనా గీతం, పరిచయాలు పూర్తయిన తరువాత ఎస్.పి. తన ప్రసంగంలో "నిర్భయ చట్టం గురించి మీ అభిప్రాయం ఎవరైనా చెప్పగలరా ?" అని ప్రశ్నించాడు.

"నిర్భయ చట్టం వల్ల అత్యాచారాలు తగ్గుముఖం పడుతాయనుకున్నారు. కానీ ఆ ప్రభావం ఎక్కువగా చూపడం లేదు. అత్యాచారాలు తగ్గడం లేదు." అన్నారు ఒకరు.

"సార్ మీరు సరిగ్గా చెప్పారు. మీకు నా అభినందనలు. ప్రతి పావు గంటకు ఒక లైంగిక హింస, అరగంటకు అత్యాచారం జరుగుతోంది. కఠినమైన చట్టాలున్నా మహిళలపై దాడులు జరుగుతున్నాయని చెప్పడానికి సిగ్గుపడుతున్నాను. మరో బాధాకరమైన విషయమేమిటంటే ఇప్పుడు అభంశుభం తెలియని చిన్నారులపై అత్యాచారం జరగడం గురించి మీరు మీడియా ద్వారా తెలుసుకున్నారుగా...." అన్నాడు ఎస్.పి. జయరాం.

"అవును సార్! ఈ మధ్య ఇటువంటి వార్తలు కూడా తరచుగా వస్తున్నాయి."

"ఇలా పిల్లలపైన అత్యాచారాలు జరుగుతున్న సంగతి తెలిసీ కూడా మీలో చాలామంది ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఉన్నారు." అన్నారు ఎస్.పి.జయరాం.

"అలాగైతే మీ పిల్లలను ప్రైవేట్‌కు పంపవద్దండి. ఈ పట్టణంలో మొన్న అంటే సోమవారం ఉదయం ఒక బాలిక అత్యాచారానికి గురి కాబోయింది. అదష్టవశాత్తూ వెంట్రుకవాసిలో తప్పించుకుంది. తల్లి తండ్రుల్లో భద్రతపై అవగాహన కలగాలన్న ఆలోచనతో నా ఏరియాలో ఉన్న పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్‌లు జరుపుతున్నాము...

"మీరు చెప్పేది ఆశ్చర్యంగా.. నమ్మశక్యంగా లేకుండా వుంది "అన్నారు ఒకరు.

"మీరంతా ఇక్కడకు రాగానే మీచేత ఒక ఫారం పూర్తి చేయించారుగా. వాటిని బట్టి చూస్తే 90 శాతం మంది తమ పిల్లలను ట్యూషన్‌కు పంపుతున్నారు. అందులో 40 శాతం మందికి ఆ ప్రైవేటు మాస్టారుతో ముఖ పరిచయం కూడా లేదు. అంతేకాకుండా అతని చిరునామా కూడా తెలీదు. ఫలానా ఏరియాలో వున్నట్లు మాత్రం తెలుసట. 3 శాతం మంది తల్లి తండ్రులు మాత్రమే పిల్లల్ని ట్యూషన్ దగ్గర వదిలి తిరిగి పూర్తి కాగానే ఇంటికి తీసుకొని వెళ్తున్నారు. కాబట్టి మొత్తం మీద 3 శాతం తల్లి తండ్రులు మాత్రమే అవగాహనతో ఉన్నారు."

"సార్! ప్రాక్టికల్‌గా అందరి పిల్లల తల్లి తండ్రులు ట్యూషన్ దగ్గర వదిలి రావడం అంటే అసాధ్యం."

"అలాగైతే మీ పిల్లలను ప్రైవేట్‌కు పంపవద్దండి. ఈ పట్టణంలో మొన్న అంటే సోమవారం ఉదయం ఒక బాలిక అత్యాచారానికి గురి కాబోయింది. అదృష్టవశాత్తూ వెంట్రుకవాసిలో తప్పించుకుంది. తల్లి తండ్రుల్లో భద్రతపై అవగాహన కలగాలన్న ఆలోచనతో నా ఏరియాలో ఉన్న పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్‌లు జరుపుతున్నాము. సోమవారం ఉదయం పట్టుకున్న నిందితులు ఏమి చెబుతున్నారో చూడండి." అని జయరాం చెప్పడం ముగించారు.

వీడియో ఆన్ చేశారు.

టీవీ స్క్రీన్ మీద ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు.. అందులో ఒకడు "మా వీధిలో ప్రైవేట్‌కు వెళ్ళే చిన్నారులు చాలామంది పెద్దల తోడు లేకుండా రావడం గమనించాము. చిన్న పిల్లలను అత్యాచారం చెయ్యడానికి అవకాశాలు చాలా సులభంగా ఉన్నట్లు అనిపించింది. మేము ఒక అమ్మాయిని ఎంపిక చేసుకొని ఉదయం సాయంత్రం కనపడినప్పుడల్లా మాట్లాడటం ప్రారంభించాము. సోమవారం ఉదయం వస్తున్న ఆ అమ్మాయిని పిలిచి గభాల్న మా రూములోనికి తీసుకెళ్ళి తలుపులు తాళం పెట్టాం. ఆ అమ్మాయిని ముద్దు పెట్టగానే 'తప్పు... బ్యాడ్... అగ్లీ...' అంటూ గట్టిగా ఏడవసాగింది. మేం నోరు మూయబోతుండగా మమ్మల్ని విదిలించుకుని పెరటి వైపు తీసేవున్న తలుపుల్ని తోసుకుని పారిపోయింది."

"ఇలాంటి ఉద్దేశం మీ ఇద్దరికీ ఎలా కలిగింది" ఎవరో ప్రశ్నించారు.

"మత్తు పదార్థాల అలవాట్లు, ఇంటర్నెట్‌లో చిన్నారులపై అశ్లీల దృశ్యాలు.." వీడియో ఆఫ్ చేశారు. శ్రీనిక ఎంతటి ప్రమాదం నుంచి బయట పడిందో తెలుసుకొని ఉలిక్కిపడింది సుధామాయి. ముఖాన పడుతున్న చెమటను తుడుచుకొంది.

"చదువుల పోటీలో నెగ్గడం గురించి ఆలోచించే ఈ కాలం తల్లి తండ్రులు పిల్లల భద్రత పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్లనే బాలికలపై అత్యాచారాలు పెరుగుతున్నాయి. ఏ క్షణం ఏమి జరుగుతుందో చెప్పలేని ఈ కాలంలో తల్లి తండ్రులు తమ పిల్లలను క్షణ క్షణం నీడలా చూసుకోవాలి." అన్నారు ఎస్.పి.జయరాం.

కథలకు ఆహ్వానం

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం స్నేహ కథలకు ఆహ్వానం పలుకుతోంది. మంచి కథలను ఎంపిక చేసి ప్రచురిస్తాం. కథ సమకాలీన పరిణామాలు, పరిస్థి తుల నేపథ్యంగా వుండాలి. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ రంగాల్లో చోటు చేసుకున్న, చేసుకుంటున్న విపరిణామాలను కథాంశంగా తీసుకోవచ్చు. ప్రగతిశీల చైతన్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే కథలకు ప్రాధాన్యత. మూఢ నమ్మకాలు పెంచేవిగా, ఏ సామాజిక తరగతిని ప్రత్యేకంగా నొప్పించేదిగా వుండకూడదు. మాండలికాలు ఉపయోగించినా కథన శైలి అందరికీ బోధ పడేలా వుండాలి. నవ్యత, వైవిధ్యం కలిగిన కథలకు ప్రత్యేక ఆహ్వానం.

నిబంధనలు

కథ నిడివి ప్రింటులో మూడు ఎ4 కాగితాల్లో వుండాలి. చేతిరాతలో అయితే 8 నుంచి 10 కాగితాల్లో వుండాలి. ప్రింటయినా, చేతిరాతైనా కాగితానికి ఒక వైపు మాత్రమే వుండేలా... జిరాక్స్ ప్రతిని పంపాలి. కథలను తిప్పి పంపడం వుండదు. పేరు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు తప్పక రాయాలి. మా చిరునామా: స్నేహ, ప్రజాశక్తి దినపత్రిక, హౌస్ నెం. 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-2.

<u>మెయిల్ అడ్రస్:</u>

snehaweekly.praja@gmail.com

బడుగు జీవుల వెతల గీతాలు

శ్రీ సదానంద్ శారద గారి కథల సంపుటిలో కథలు ఎక్కువ బడుగు వర్గాలకు, మధ్యతరగతికి చెందిన జీవితాలకు అక్షర రూపమిచ్చినవే. మొదటి కథ 'జాడీ' ఒక దొరకు అతని దగ్గర పనిచేసే పాలేరుకు సంబంధించినది. ఒక రోజు దొర తన దగ్గర పనిచేసే గవురయ్యను పిలిచి ఆవకాయ జాడీని పట్నంలో వున్న తన చిన్న కొడుక్కు ఇచ్చిరమ్మని రెండు రూపాయలు ఇచ్చి పంపిస్తాడు. ప్రయాణ సౌకర్యాలు లేకపోవడంతో ఒక బస్సు వచ్చినా ఆ రద్దీలో బస్సు ఎక్కితే జాడీ పగిలిపోతుందని దాన్ని మోసుకుంటూ 20 మైళ్ళ నడచి దొర కొడుక్కిస్తాడు. అంత దూరం నడిచి వెళ్ళడంతో ఆకలితో వున్న గురవయ్యకు అక్కడ పట్టెడన్నం కూడా పెట్టరు. పైగా 'తొందరగా ఊరెళ్ళు పనిచేయడానికి ఎవరూ లేరు' అంటూ సలహా ఇస్తుంది దొర కోడలు. గురవయ్యకు ఆ సమయంలో కోపం వచ్చినా ఆమెని ఏమీ అనలేదు. కోపాన్ని, పౌరుషాన్ని మరచిన ఒక అణకువ విషాదాన్ని ఈ కథలో చూస్తాం. మరో కథ 'తొక్కుడు బండ'లో పాపారావు దగ్గర కూలీ గంగడు. పొలం పనులు, పశువుల పనులు ఇలా అన్నీ చేస్తాడు. ఒక రోజు గంగడు ఊరెళ్ళి ఇంటికి ఆలస్యంగా వచ్చాడని హంటరు తీసుకుని కొడతాడు పాపారావు. నాలుగు గోడల మధ్య వుంచి కొడితే పిల్లి కూడా పులి అన్నట్లు పాపారావు దగ్గర హంటర్ లాక్కొని అవతల పారేస్తాడు. తన తాత తండ్రుల పొలంలో తుమ్మలు నరికి వ్యవసాయం చెయ్యడం మొదలు పెడతాడు. తిరుగుబాటు జెండా ఎగరేస్తాడు. ఇక 'ఫోటో' కథ బాగా ధనవంతులు, తినడానికి తిండిలేని బిచ్చగాడు లచ్చుమయ్య మధ్య జరిగే కథ. నవరంగ్ స్టూడియో ప్రొప్రయిటర్ కిరణంగారు పంపిన ఫోటోకు జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ బహుమతి వస్తుంది. ఒక రోజు ఒక పెద్దింటి యజమాని కొడుకు పుట్టిన రోజు విందు భోజనాలైనాక ఎంగిలాకులు పారేయడానికి పనిమనిషి దొడ్డి తలుపులు తీస్తుంది. పదార్థాలను పడేసిన ఆకులు తీసుకొని వాటిలో మిగిలిన ఆహార పదార్థాలను తీసుకు తింటుంటాడు లచ్చుమయ్య. వాటిని తినడానికి పోటీగా కుక్కలు వస్తాయి. విందు ఫోటోలు తియ్యడం కోసం స్టూడియోకు కబురు చేస్తే కిరణం వస్తాడు. చెత్తకుండీ దగ్గర లచ్చుమయ్య కుక్కలను విదిలించుకొంటూ తినే దృశ్యాన్ని చూచి ఫోటో తీసుకుంటాడు. వాడి చేతిలో పావలా పెట్టి వెళ్ళిపోతాడు. తల్లి ఏడుస్తుంటుంది. బహుమానం తెగల ఫోటోను కన్నందుకు గర్వపడాలిగానీ ఏడవడమెందుకు అని కథ చివరిలో ఒక వ్యంగ్య బాణాన్ని పాఠకుల గుండెల్లో గుచ్చుతాడు రచయిత. 'మురికి', 'ఆయా', 'పండుగనవ్వు', 'పనసపండు', 'ప్రయాణం' మధ్య తరగతి మనస్తత్వాన్ని ప్రతిబింబించిన కథలు. మానవ జీవితంలోని బహుముఖ కోణాల్ని స్పృశిస్తూ ఆలోచనాత్మకమైన మనసును మేల్కొల్పే కథలు. సరళమైన భాషలో రాసిన ఈ కథలన్నీ చివరివరకూ చదివిస్తాయి.

- మందరపు హైమవతి

పుస్తకం పేరు : సదానంద్ శారద కథలు
రచయిత : సదానంద్ శారద
పేజీలు : 275
వెల : 180/-
ప్రతులకు : నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్, జియస్ఐ పోస్టు, బండ్లగూడ, హైదరాబాద్-068
ఫోన్ :24224453/54
మరియు ఇతర నవచేతన బుక్‌హౌసుల్లో.

మరో మాంఝీ



దశరథ్ మాంఝీ గురించి మీకు తెలిసే ఉంటుంది. భార్య కష్టం చూసి.. కొండను ఒక్కడే తొలచి ఊరికి దారి వేసిన అసాధారణ వ్యక్తి ఆయన. అలాంటి మరో మాంఝీ కేరళలో ఉన్నాడు. అతడే మెలెతువీట్టిల్ శశి. దశరథ్ మాంఝీ గురించి 63 ఏళ్ల శశికి అస్సలు తెలీదు. ఈ అసాధారణ మనిషిలో మరో విశేషమేమంటే ఆయన రెండు కాళ్లు కుడి చేయి సరిగా పనిచేయవు. ఎడమ చేత్తోనే కొండను ఢీకొట్టాడు.

శశి కొబ్బరి కాయల్ని చెట్టు నుంచి దించే కార్మికునిగా పనిచేసేవాడు. పద్దెనిమిదేళ్ల క్రితం ఈ పని చేస్తుండగానే చెట్టు మీద నుంచి పడి తీవ్రంగా దెబ్బతిన్నాడు. ఆదాయం లేక ఇల్లూ దెబ్బతింది. పిల్లలు బడి మానేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఏళ్ల తర్వాత నేల మీద కాలు ఆనించగలిగాడు. ఆ తర్వాత కుటుంబ పోషణ కోసం లాటరీ టికెట్లు తిరువనంతపురం వెళ్లి అమ్ముదామని అనుకునేవాడు. అందుకో మూడు చక్రాల స్కూటర్ ఉంటే బాగుండని లోన్ కోసం తిరిగాడు. కానీ సమస్యల్లా తన ఇంటి వల్లే. ఇంటి ఎదురుగా ఓ కొండ. అది ఎక్కి దిగితే కానీ రోడ్డెక్కలేడు. స్కూటర్ కొండ మీద నుంచి ఎలా తీసుకెళ్తాడు. పోనీ ప్రభుత్వమే కొండ తొలచి రోడ్డెద్దామంటే ఒక్క ఇంటికే ఖర్చు ఎలా భరించగలరు. శశికి ఇల్లు మారే ఉద్దేశం లేదు. అందుకే తానే 2013 నుంచి కొండను తొలచడం మొదలెట్టాడు. ఉదయం 5 గంటల నుంచి 8:30 వరకు మళ్లీ సాయంత్రం 4 నుంచి చీకటి పడేంత వరకు అదే పని మీద ఉండేవాడు. తన శరీరం సహకరించేది కాదు. ఎన్నోసార్లు జారిపడ్డాడు. గాయాలపాలయ్యాడు కూడా. కానీ తన పని మానలేదు. చుట్టు పక్కల వాళ్లు శశి ప్రయత్నానికి నోరెళ్లబెట్టారు. అది అసాధ్యమన్నవాళ్ల నోళ్లు మూతబడేలా శశి 200 మీటర్ల మార్గం చేసుకున్నాడు. చివరలో భారీ విద్యుత్ స్తంభం ఎదురుపడింది. దాన్ని తొలగించాలంటే స్థానిక పంచాయతీ జోక్యం చేసుకోవాలి. శశి కథ తెలిసిన చాలామంది ఒత్తిడి తేవడంతో స్తంభం అడ్డు తొలగించడంతో పాటు మూడు చక్రాల స్కూటర్‌ను అందించింది. అనుకున్నది సాధించడంలో మనిషి ఎంత దూరమన్నా వెళతాడని శశిని చూస్తే అర్థమవుతుంది. ★





బొగ్గు బొమ్మలు

మనం తిరునాళ్లకు వెళ్లినప్పుడు ఓ బాలుడి చుట్టూ గుంపు పోగవడం కొందరికి గుర్తే ఉంటుంది. అతడు చకచకా నేలను శుభ్రం చేసి ఓ బొగ్గు ముక్క తీసుకుని ఓ పెద్ద బొమ్మ గీసేస్తాడు. దానిలో రంగులు నింపి అందరితో చప్పట్లు కొట్టించుకుంటాడు. ఆ తర్వాత ఆ బొమ్మ మీద కొన్ని చిల్లర నాణేలు పడతాయి. వాటితోనే ఆ కళాకారుడి పొట్ట నింపుకోవాలి. నేలను కేన్వాస్ చేసుకుని విలువ లేని ఓ బొగ్గు ముక్కతో వెలకట్టలేనంత అందంగా బొమ్మ గీస్తే దానికి దక్కే ప్రతిఫలమది. ఇదే బొగ్గుతో కొందరు గొప్ప కళాకారులు అద్భుతాలు సృష్టిస్తూ ఆ కళకు అందలాన్ని అందించారు. మామూలుగా వ్యక్తీకరించలేమేమో అనుకునే విషయాల్ని కూడా ఎంతో నేర్పుగా బొగ్గు బొమ్మల్లో చూపెడుతుంటారు. ఈ కళలో రాబర్ట్ లాంగో అనే కళాకారుడి విశేష ప్రతిభను ప్రదర్శిస్తాడు. ఆయన పేరుకు తగ్గట్టే ఆ కళాఖండాలు ఏడు అడుగుల్లో లాంగ్‌గా ఉంటాయి. 20 ఏళ్లుగా ఇదే బొగ్గు ముక్కకు విలువ పెంచుతున్న లాంగో దర్శకుడు కూడా. బొగ్గు బొమ్మల ఖరీదు పెంచి ప్రఖ్యాత ఆర్ట్ గేలరీల్లో ప్రదర్శించే స్థాయికి చేర్చినందుకు ఆయన మీద ఓ పుస్తకం 'రాబర్ట్ లాంగో: చార్‌కోల్' అనే కూడా వెలువడింది. ఈ కళాశైలిలో ఎడ్గార్ డేగాస్, లారీ లిప్టన్, ఫియోనా టాంగ్, డైలాన్ ఆండ్రూస్, లూసీ బాయ్డెల్ వంటి కళాకారుల పేర్లు ఎక్కువగా వినిపిస్తాయి. ★





టెర్రెస్ గార్డెనింగ్, కంటెయినర్ గార్డెనింగ్, వాటర్ గార్డెనింగ్ ఇలా రకరకాలుగా మొక్కలు పెంచే విధానాలని మీరు వినేవుంటారు. చాలా మంది ఇళ్ళలో ఈ నమూనాల్లో మొక్కల్ని పెంచడం మనం గమనిస్తూనే వుంటాం. మొక్కల్ని పెంచడంలో ఎప్పటికప్పుడు కొత్తశైలుల వాడుకలోకి వస్తున్నాయి. ఇవన్నీ అందరికీ తెలిసినవే అనుకుంటున్నారా....అయితే మరి మీరెప్పుడైనా గెరిల్లా గార్డెనింగ్ పేరు విన్నారా..... అమెరికా, ఇంగ్లండ్ లాంటి దేశాల్లో ఎంతో మంది యువతని కదిలించింది ఈ గెరిల్లా గార్డెనింగ్. ఇప్పుడిప్పుడే మన దేశంలోకి ప్రవేశించిన ఈ విధానం ఇక్కడి వారినీ ఫిదా చేస్తోంది. గార్డెనింగ్ విధానాల్లో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న ఈ గెరిల్లా గార్డెనింగ్ గురించి మీరూ తెలుసుకోండి.

గెరిల్లా తోటరాముళ్ళు

ఇంటి పెరట్లో రకరకాల మొక్కల్ని పెంచేయడం, అలా ఇష్టంగా పెంచిన పూదోటలు, కాయగూర మొక్కల్ని సెల్ఫీల్లో బంధించేస్తూ ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేయడం మనం చూస్తూనే వున్నాం. మరి అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చాక విరివిగా మొక్కల్ని పెంచే అవకాశం తగ్గినా కుండీల్లో మొక్కలని పెంచే విధానాన్ని ఎడాప్ట్ చేసేసుకున్నారంతా. ఆ తర్వాత మొక్కల పెంపకంలో విభిన్నశైలులు ప్రవేశించాయి. గార్డెనింగ్ అంటే చెవికోసుకునే కొందరు ఇంటిపై పంటల్ని పెంచే విధానానికి తెరతీశారు. అలా మొక్కల్ని పెంచే శైలుల్లో టెర్రెస్ గార్డెనింగ్ ఒక కొత్త ఒరవడిని సృష్టించిందనే చెప్పాలి. ఇంటి బాల్కనీల్లో చిన్నపాటి ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ బాటిల్స్‌లో మొక్కల్ని పెంచే కళలోనూ ఎంతో మంది ఆరితేరారు. రోడ్లపై ఖాళీ ప్రదేశాల్లో మొక్కల్ని నాటి పచ్చదనాన్ని పెంచడంలో ఎన్నో స్వచ్ఛంద సంస్థలతోపాటు యువత చురుగ్గా పాల్గొంటొంది. మరికొన్ని ప్రాంతాల్లో అయితే కొంత ఖాళీ ప్రదేశాలని ఎంచుకొని ప్రభుత్వం అనుమతితో మొక్కల్ని పెంచే సందర్భాలు కోకొల్లలు. అయితే ఇలాంటి వాటన్నిటికీ ఎంతో భినంగా వుంటుందీ గెరిల్లా గార్డెనింగ్. ఎందుకంటే ఈ నమూనాలో మొక్కలు పెంచేందుకు ఒక నిర్దిష్టమైన ప్రదేశంతో పనిలేదు. ఇందుకోసం ఎక్కువగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. నిజానికి ఈ తరహా గార్డెనింగ్‌లో ఎలాంటి అనుమతి లేకుండానే రోడ్ల పక్క గుంటలు ఏర్పడిన ప్రదేశంలో లేదా వ్యర్థంగా వున్న ప్రదేశంలో, రైల్వేట్రాక్స్‌కి ఇరువైపులా మొక్కల్ని పెంచుతారు. మొక్కల్ని పెంచాలనుకునే వారి ఇష్టాన్ని బట్టే మొక్కల ఎంపిక వుంటుంది. ఈ తరహా గార్డెనింగ్‌కి రూపకర్తగా లిజ్ క్రిస్టీ పేరు ప్రచారంలో వుంది. లాన్‌లలో పెంచే చిన్నపాటి మొక్కల్నే ఈ తరహా గార్డెనింగ్‌కి ఎంపిక చేసుకున్నారామె. అలా 1975లో న్యూయార్క్‌లోని బౌరి హోస్టన్ ప్రాంతంలో తొలి గ్రీన్ గెరిల్లా



బృందం ఏర్పడింది. గ్రీన్ గెరిల్లా గార్డెనింగ్ ఆలోచన ద్వారా అక్కడ ఓ పాడుబడిన ప్రదేశాన్ని ఒక చక్కటి ఉద్యానవనంగా మార్చడం అప్పట్లో గార్డెనింగ్ విధానాల్లో కొత్త మార్పుని తీసుకొచ్చిందనే చెప్పాలి. ఆ తర్వాత వివిధ దేశాల్లో రహదారులు, ఫుట్ పాత్‌ల మధ్యలో ఏర్పడిన గుంటలని అలా వదిలేయటం కంటే గెరిల్లా గార్డెనింగ్ తరహాలో అందమైన మొక్కలని పెంచాలనే ఆలోచన మొదలైందట కొందరికి. గుంటలు, పల్లపు ప్రాంతాల్లో చిన్నపాటి మొక్కల్ని పెంచే ఈ గార్డెనింగ్ విధానం దాదాపు అన్ని దేశాలకీ పాకేసింది. అలా గెరిల్లా గార్డెనింగ్ విధానంలో మొక్కల్ని పెంచే కొన్ని బృందాలు ఏర్పడ్డాయి. ఖాళీ ప్రదేశాలతోపాటు, వ్యర్థంగా మారిన భూముల్లో పండ్లు, కాయగూరలని సాగుచేసే పద్ధతులని అవలంబించారు. లండన్‌లో గెరిల్లా గార్డెనింగ్ విధానానికి ఫిదా అయిన కొందరు రోడ్ల పక్కన ఖాళీ ప్రదేశాలని అందంగా తీర్చిదిద్దడంలో రాత్రి సమయాల్లో పనిచేయడం అందర్నీ ఆశ్చర్యపరిచేది. 2000 నాటికి దాదాపు ముప్ఫైకి పైగా దేశాల్లో ఎక్కువగా ప్రాచుర్యంలో వున్న ఈ విధానంలో పొద్దుతిరుగుడు(సన్‌ఫ్లవర్) పూల మొక్కలని పెంచేవారు. అలా మే 1న అంతర్జాతీయ సన్‌ఫ్లవర్ గెరిల్లా గార్డెనింగ్ డేగా గుర్తించబడింది. 2007లో ప్రారంభమైన గెరిల్లా గార్డెనింగ్ డే ద్వారా అన్ని దేశాల్లో ప్రాచుర్యాన్ని పొందిందీ విధానం. ఇప్పుడు సోషల్ నెట్‌వర్కింగ్ గ్రూపులు, కమ్యూనిటీ పేజీల్లోనూ గెరిల్లా గార్డెనింగ్‌కి సంబంధించిన ఆ విధానాలన్నీ యువతలో కొత్త ఆలోచనలని కలిగిస్తున్నాయి. ★

పన్నీర్ ముఖానా

కావాల్సిన పదార్థాలు

పూల్ మఖాన్–2 కప్పులు
పన్నీర్–పావుకిలో
ఉల్లిపాయలు–2
టమాటాలు–4
అల్లం–(అంగుళం ముక్క)1
వెల్లుల్లి రెబ్బలు–5
క్రీమ్–1/2 కప్పు
పాలు– 2 కప్పులు
కారం–1 టీ స్పూన్
పసుపు–1/4 టీ స్పూన్
పుదీనా–1 టేబుల్ స్పూన్
జీడి పప్పు పలుకులు–1/2 కప్పు
గరం మసాలా–1/2 టీ స్పూన్
గసగసాలు–1 టేబుల్ స్పూన్
కొత్తిమీర కట్ట–1
నెయ్యి–4 టేబుల్ స్పూన్లు

తయారుచేసే విధానం

ఉల్లిపాయముక్కలు, టమాటా ముక్కలు వెల్లుల్లి అల్లం ముక్కలు అన్నీ కలిపి మెత్తగా రుబ్బుకోవాలి. జీడిపప్పుని చిన్న పలుకులుగా కట్ చేయాలి. గసగసాల్లో పావుకప్పు నీళ్లు పోసి నానబెట్టి ఓ గంట తర్వాత మెత్తగా రుబ్బాలి. కొత్తిమీర సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. బాణలిలో నెయ్యి వేసి పూల్ మఖానా వేసి వేయించి తీయాలి. అందులోనే ఉల్లిముద్ద వేసి వేయించాలి. తర్వాత గసగసాల ముద్ద వేసి మరో రెండు నిమిషాలు వేయించి స్టవ్ ఆఫ్ చేయాలి. ఇప్పుడు వేయించిన మఖానా, పన్నీర్ ముక్కలు, క్రీమ్, ఉప్పు, కారం, పసుపు, పుదీనా తురుము వేసి కలిపి అరగంట సేపు పక్కన వుంచాలి. మళ్ళీ స్టవ్ మీద పెట్టి పాలు పోసి మరిగించాలి. ఇప్పుడు మూడు కప్పుల నీరు పోసి పూల్ మఖానా మెత్తగా అయ్యేవరకూ ఉడికించాలి. జీడిపప్పు ముక్కలు, గరం మసాలా వేసి ఓ నిమిషం తర్వాత దించి, కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేసి సర్వ్‌చేయాలి.

పనీర్ బుర్జి



కావాల్సిన పదార్థాలు

పన్నీర్ –1/4 కిలో
అల్లం తురుము – 1టీ స్పూన్
వెల్లుల్లి రెబ్బలు–4
పచ్చిమిర్చి –1
ఉల్లిపాయలు –2
టమాటా–1
క్యాప్సికమ్–1
గరంమసాలా–1/4 టీ స్పూన్
పసుపు –1/4 టీ స్పూన్
కారం–1/2 టీ స్పూన్
నిమ్మరసం–1టీ స్పూన్
పాలు–2 టేబుల్ స్పూన్లు
జీలకర్ర–1/2 టేబుల్ స్పూన్
ధనియాల పొడి–1టీ స్పూన్
పాలు–2 టేబుల్ స్పూన్లు
నూనె –11/2 టేబుల్ స్పూన్లు
కొత్తిమీర తరుగు–2 టేబుల్ స్పూన్లు
ఉప్పు–కొద్దిగా
నూనె – తగినంత

తయారుచేసే విధానం

బాణలిలో నూనె వేసి వేడెక్కిన తర్వాత జీలకర్ర, అల్లం తురుము, వెల్లుల్లి తురుము, పచ్చిమిర్చి తరుగు వేసి ఓ నిమిషం వేయించాలి. తర్వాత ఉల్లి ముక్కలు వేసి వేగాక సన్నగా తరిగిన టొమాటా, క్యాప్సికమ్ ముక్కలు వేసి నూనె తేలే వరకూ వేయించాలి. ఇప్పుడు గరం మసాలా, పసుపు, కారం, ధనియాల పొడి, ఉప్పు, వేసి కలపాలి. తర్వాత పాలు పోసి ఓ నిమిషం మరిగించాలి. ఇప్పుడు చిదిమిన పన్నీర్, నిమ్మరసం వేసి కలిపి నాలుగు నిమిషాలు ఉడికించి స్టౌపై నుండి తీసేయాలి.

పనీర్ బైట్స్

కావాల్సిన పదార్థాలు

పన్నీర్ తరుగు–100గ్రా
సెనగపిండి–100గ్రా
ఉల్లిపాయ–1
పచ్చిమిర్చి–1
అల్లం తరుగు–1 టీ స్పూన్
జీలకర్ర–1/2 టీ స్పూన్
కరివేపాకు రెబ్బలు–4
కొత్తిమీర తరుగు–1కప్పు
బేకింగ్ పౌడర్ –1/2 టీ స్పూన్
నూనె– వేయించుకోడానికి సరిపడా
ఉప్పు– తగినంత

తయారుచేసే విధానం

ఒక బౌల్‌లో పన్నీర్ తురుము, సెనగపిండి తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, సన్నగా తురిమిన పుదీనా, కరివేపాకు వేసి కలపాలి. బేకింగ్ పౌడర్ ఉప్పు, జీలకర్ర తగినన్ని నీళ్లు పోసి మృదువుగా కలిపి గుండ్రని బాల్స్‌లా చేయాలి. ఇప్పుడు వీటిని కాగిన నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించి తీసి పుదీనా చట్నీ తో గానీ టొమాటా సాస్‌తో గానీ సర్వ్ చేయండి.



ఏ నీడ ఎవరిది

పిల్లలూ! ఇక్కడ కొన్ని సముద్ర జీవాలు వాటి ముందు కొన్ని నీడలు ఉన్నాయి. ఏ జంతువు నీడ ఎక్కడుందో గుర్తించి వాటిని జతచేయండి.



హాయ్ ఫ్రెండ్స్! నేనొక స్టార్‌ని. ఇది నా చిన్ననాటి ఫోటో. ఇంతకీ నేనెవరో గుర్తించండి?

పదాలు పూరిద్దాం

ఇక్కడ కొన్ని బొమ్మలు వాటి పేర్లను ఇచ్చాం. అయితే వాటి ఇంగ్లిష్ పేర్లలో ఒక్క అక్షరం మిస్సయింది. ఆ అక్షరాన్ని కలిపేస్తే పదం పూర్తవుతుంది. బొమ్మల ఆధారంగా మిస్సయిన అక్షరాన్ని గుర్తించి ఖాళీల్లో నింపేయండే!


b_ _k

cl_ _d

l_ _k


s_n

g_ _t


f_n


j_ _c_

c_ _t

sw_ _p

s_t

l_ _t

h_ll

జ: book, cloud, look, sun, goat, fan, juice, coat, sweep, sit, loot, hill

చుక్కలు కలపండి



గుర్తించండి

మీకు కనిపిస్తున్న ఈ బొమ్మలో ఒక వ్యక్తి ముఖం కూడా దాగుంది. అదెక్కడుందో మీరే గుర్తించి పెన్నుతో సున్నా చుట్టేయండే.



కనిపెట్టండి

ఇక్కడ కనిపిస్తున్న బొమ్మల్లో ఇంగ్లిష్ అక్షరం 'బి'తో మొదలయిన కొన్ని వస్తువులు దాగున్నాయి. అవెక్కడున్నాయో గుర్తించి సున్నా చుట్టేయండి.

ఫిలిప్పైన్స్ ఈగిల్

పిల్లలూ మీరు గద్దలని చూసే వుంటారు. మరి మనం చూసే సాధారణ గద్దల కంటే అతి పెద్దవైన గద్దలు కొన్నున్నాయి. అలాంటి వాటిలో ఒకటి ఈ ఫిలిప్పైన్ ఈగిల్.

- ఫిలిప్పైన్స్ జాతీయ పక్షిగా గుర్తించబడిన ఈ పక్షులనే 'ది గ్రేట్ ఫిలిప్పైన్ ఈగల్, మంకీ ఈటింగ్ ఈగల్ అని కూడా పిలుస్తుంటారు.
- ఇవి దట్టమైన అటవీ ప్రాంతాలతో పాటు లుజన్, లైటి, మిన్డనావ్ దీవుల్లో ఎక్కువగా కనిపిస్తాయి.
- పెద్ద శరీరాకృతిని కలిగుండే ఈ గద్దల శరీరం పైభాగంలో వుండే ఈకలు ముదురు గోధుమ రంగులోనూ, కొప్పు భాగం తెలుపు రంగులోనూ రెక్కలు, శరీర అడుగు భాగం లేత గోధుమ రంగు, తెలుపు రంగులని కలిగుంటాయి.
- నీలి రంగు, బూడిద రంగు మేళవింపుతో వుండే కళ్లు వీటికి ప్రత్యేక ఆకర్షణ.
- ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద గద్దల్లో రెండో స్థానాన్ని దక్కించుకున్న ఫిలిప్పైన్ రకం గద్దల కంటి చూపు మన కంటే ఎనిమిది రెట్లు ఎక్కువ. అందుకే ఇవి సుదూరంలో వున పక్షుల కదలికల్ని ఇట్టే పట్టేస్తుంటాయి.
- ఇవి 3-4 అడుగుల పొడవు 4-8 కె.జిల బరువుని కలిగుంటాయి.
- ఫిలిప్పైన్ గద్దల కంటే వాటి రెక్కల పొడవే ఎక్కువ. ఇవి దాదాపు 7 అడుగుల పొడవున రెక్కలని చాపగలవు.
- ముదురు పసుపు పచ్చ రంగు కాలిభాగంలో వుండే బలమైన పంజాతోపాటు, పదునైన ముక్కుని కలిగుండే ఈ పక్షులు కోతులని తేలికగా చంపగలవు. వీటికి మంకీ ఈటర్స్ అనే పేరు కూడా అలా వచ్చిందే.
- ఇవి ఎక్కువగా ఇతర పక్షులు, లెమూర్, ఉడతలు, పాములు, కోతులు, గబ్బిలాలను ఆహారంగా తీసుకుంటాయి.
- రెండేళ్ళకోసారి ఒక్క గుడ్డుని మాత్రమే పొదుగుతాయి.
- వీటి జీవితకాలం 30-40 ఏళ్ళు.
- అడవుల నరికివేత, వేటగాళ్ళ దాడుల కారణంగా వీటి మనుగడ అత్యంత ప్రమాదకర స్థితికి చేరుకుంది.
- 2010లో యుఎన్‌సిఐ రెడ్ లిస్ట్‌లో చేరిన ఈ పక్షుల సంఖ్య ప్రస్తుతం 600 కంటే తక్కువే.



ఆధారాలు

అడ్డం

1. తలంబ్రాలుతో వెలుగులోకి వచ్చిన నటి (3)
3. రాక్షసి వికృతంగా (3)
8. పగ (2)
9. వెల్లువ (3)
10. 'జా'తో మొదలయ్యే ప్రసిద్ధి చెందిన మసీదు (2)
13. కోయిల (3)
14. ఏడుపు (3)
18. కొద్దిపాటి వాన (2)
19. శ్రీమంతుడు (3)
20. చెట్టు చుట్టూ తవ్వే కుదురు (2)
23. ఢంకా (3)
24. ఎద్దు (3)

పదవికాసం 73

కూర్పు : రావెళ్ల

✿	1	2		✿	3	4		✿
5	✿		✿	6	✿		✿	7
8		✿	9			✿	10	
	✿	11	✿		✿	12	✿	
✿	13			✿	14			✿
15	✿		✿	16	✿		✿	17
18		✿	19			✿	20	
	✿	21	✿		✿	22	✿	
✿	23			✿	24			✿

నిలువు

2. గరళం (2)
4. కింది నుండి వెర్రి (2)
5. గంటలో అరవయ్యో వంతు (3)
6. భర్త (3)
7. గమ్మత్తు (3)
11. కొంగ (3)
12. పడుకొనేటప్పుడు తల పెట్టుకునే ప్రదేశం (3)
15. గెలుపు (3)
16. తోట (3)
17. పెట్టుబడి (3)
21. చోటు (2)
22. బాస (2)

సుడోకు

5						2	3	
				4	8	9	7	
	8				3			
1			3	8	9	7	4	
				5	6			
8	9							
	4						6	7
6	2		8	3				1
	5	1		6			2	

గతవారం జవాబులు

1	7	5	2	9	4	8	3	6
6	2	3	1	8	7	9	4	5
8	9	4	5	6	3	2	7	1
5	1	9	7	3	2	4	6	8
3	4	7	8	5	6	1	2	9
2	8	6	9	4	1	7	5	3
9	3	8	4	2	5	6	1	7
4	6	1	3	7	9	5	8	2
7	5	2	6	1	8	3	9	4

1 ద	శ	2 రా	త్రం	✿	3 ఫ	4 ల	హో	5 రం
రి	✿	శి	✿	6 స	✿	జ్జ	✿	గ
7 దా	టు	✿	8 ద	హ	నం	✿	9 ఆ	శా
పు	✿	10 అ	✿	నం	✿	11 ప	✿	ల
✿	12 త	ల	పు	✿	13 నీ	రు	ల్లి	✿
14 ఘం	✿	పు	✿	15 అ	✿	వం	✿	16 బె
17 టా	డా	✿	18 పి	తు	కు	✿	19 పూ	జ
నా	✿	20 న్యం	✿	కు	✿	21 జ	✿	వా
22 దం	త	శూ	లం	✿	22 త	ల	గ	డ

25

అలవాటు మారుతుంది





పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం.. ప్రాణాంతకం. ఈ మాటలు మనకు థియేటర్లలో వినిపిస్తాయి. టీవీల్లో తరచూ కనిపిస్తాయి. సిగరెట్ పెట్టెల మీదే బొమ్మలు వేసినా పట్టించుకోకుండా నిప్పు వెలిగించుకునేవాళ్లు ఎందరో. అందుకే వినూత్నమైన క్యాంపెయినింగ్‌లు మనం చూస్తున్నాం.



మన దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ప్రచార కార్యక్రమాలు పొగ తాగే అలవాటును మాన్పించేందుకు పనిచేస్తున్నాయి. వివిధ దేశాల్లోని కళాకారులు, సృజనకారులు తమ ఆలోచనలను ఈ అలవాటుకు పొగబెట్టేందుకు వాడేశారు. ఆస్పత్రి బెడ్డును సిగరెట్ రంగులో చూపించినా... పొగంతా ప్లాస్టిక్ కవర్‌లా చిన్నారిని ముఖానికి బిగించినట్టు దృశ్యీకరించినా అది అందులో భాగమే. ఎంతో కళాత్మకంగా చిత్రీకరించిన ఈ ఫొటోల తీవ్రత, ప్రభావం చాలా ఎక్కువ. పెద్ద పెద్ద హోర్డింగ్‌లు, వీధి గోడల మీద ఇవి కనిపిస్తే ఓసారి తేరిపార చూసేవాళ్లు ఎక్కువే. సాధారణంగా 'నో స్మోకింగ్' ప్రకటనలను చూడని, పట్టించుకోని వారిని కూడా ఈ చిత్రాలు ఆలోచనలో పడేస్తున్నాయి. పాస్సివ్ స్మోకింగ్ కుటుంబంలో ఎలా చిచ్చు పెడుతోంది.. చైన్ స్మోకింగ్ ఊపిరితిత్తుల్ని ఎలా ఆర్పేస్తుంది అనే అంశాలు ఇందులో స్పష్టంగా కనిపిస్తాయి. మీరు ఓసారి లుక్కేయండి. ఆ ప్రకటనలు ప్రచారాలకు విలువివ్వండి. మన ప్రాణాలకు విలువనిచ్చే ప్రచారాలను చూసే అలవాటు... జీవితాలకు పొగేసే అలవాటు మారుతుంది.

'నేను రూల్ బుక్‌ను పాటించను. నా హృదయం ఏం చెబితే అదే చేస్తాను.' అని ఏం చెప్పిందో అదే చేసింది ప్రిన్సెస్ డయానా. వేల్స్ యువరాణిగా ఎలా మెలగాలనే దాని మీద ఓ పెద్ద పుస్తకం రాయొచ్చు. కానీ ఆ పుస్తకంలోని ఏ పేజీ కూడా డయానా వ్యవహార శైలికి నప్పలేదు. ఆమె ఓ కొత్త పద్ధతిని బ్రిటిష్ రాజకుటుంబంలోకి తెచ్చింది. అదే జనాల్లో కలసిపోవడం. ప్రజల మనిషిగా మారడం.

సామాన్యుల యువరాణి

డయానా వచ్చింది సామాన్య కుటుంబం నుంచి. కిండర్‌గార్టెన్ పిల్లలకు పాఠాలు నేర్పేది. అందుకే ఆమెకు రాజ కుటుంబం దర్పం లేదు. ఉన్నట్టుండి అందలమెక్కానన్న గర్వం లేదు. 'లేడీ డీ' బహుశా ఓ యువరాణిని ప్రజలు ముద్దు పేరుతో పిలవగలిగే చనువునిచ్చిన తొలి వ్యక్తి... జనంలో మనిషిగా తీసుకున్న అరుదైన వ్యక్తి కూడా డయానానే కావొచ్చు. ఆమె వ్యక్తిగత జీవితం గురించి విమర్శలున్నా కూడా ఆమె ఒక్క వేల్స్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇష్టమైన ప్రిన్సెస్‌గా వెలుగొందింది. మానవతా, సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొని ఓ రాజకుటుంబం ఎలా వ్యవహరిస్తే మంచిదో చూపించింది. 1987లో ఆమె ఓ ఎయిడ్స్ రోగితో కరచాలనం చేసిన ఫొటో సంచలనం సృష్టించింది. అప్పటికి ఎయిడ్స్ గురించి అవగాహన అంతంతమాత్రమే... ముట్టుకున్నా ఆ వ్యాధి సోకుతుందనే అపోహ ఉండేది. దీన్ని తొలగించేందుకు ఓ యువరాణి అలా రోగితో కరచాలనం చేయడం ప్రజల్లో చాలా మార్పుతెచ్చింది. వీధిబతుకుల్లోకి తొంగి చూడటమే కాదు వారి టెంట్‌ల్లో గడిపి తన విలాసాల్ని ప్రశ్నలో పడేసింది. కెమెరాలు వేల కన్నులేసి తన చుట్టూ తిరుగుతున్న విషయాన్ని గమనించి ఆ ప్రచారాన్ని మంచి పనులకు ఉపయోగపడేలా ప్రపంచం మొత్తం పర్యటించింది. అంగోలా ల్యాండ్‌మైన్ ప్రదేశాల్లో కలియతిరిగి ఆ సమస్యపై పెద్ద చర్చ లేవదీసింది. 1997 ఆగస్ట్ 31న ప్యారిస్‌లో జరిగిన కారు ప్రమాదంలో డయానా చనిపోయిన విషయం ప్రపంచాన్నే కదిలించిందంటే ఆమె ప్రభావం ఏ పాటిదో అర్థమవుతుంది. కెన్సింగ్‌టన్ ప్యాలెస్ గేటు ముందు కొన్ని వందల యార్డ్‌ల ప్రాంతమంతా నివాళిచ్చిన పూలతో నిండిపోయింది. డయానాకు ముందు ఆ తర్వాత అన్నంతగా బ్రిటిష్ రాజకుటుంబం శైలి మారిపోయింది. కొడుకు విలియమ్ కూడా ఓ సామాన్యురాలినే వివాహమాడి యువరాణిని చేశాడు. మరో బిడ్డ హ్యారిస్ కూడా తల్లికి తగ్గ తనయుడిలానే జనంలో మనిషిలా తయారవుతున్నాడు. విడాకుల తర్వాత రాజకుటుంబం నుంచి బయటకు వచ్చినా ఆమెను ప్రజలు ప్రిన్సెస్‌లానే చూశారు. ఆమె సామాన్యుల యువరాణి.







Check List

Book Number	KNSR02B182	Date	3/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared By	chaikshimi	Cutting By	chaikshimi
Scanned By	pradhyu	Pages	29